roots
School of Essential Faculties
Full Time Foundation School for IIT/NEET
Pre-KG to X Class (E.M)
IIT, NEET Foundation School
Pre-KG to X Class (E.M)
TANUKU
(08819) 225988
9440864017
9652392277
Admissions are in progress



Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994

Dare to Write... Dare to fight

# వజ్ర భారతి

vajrabharathi@gmail.com

ఎడిటర్ : పమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక



roots
School of Essential Faculties
Full Time Foundation School for IIT/NEET
Pre-KG to X Class (E.M)
IIT, NEET Foundation School
Pre-KG to X Class (E.M)
TANUKU
(08819) 225988
9440864017
9652392277
Admissions are in progress



సంపుటి : 4 సంచిక : 116 ఎడిటర్ : పి.ఏడుకొండలు వెల : 2 రూపాయిలు తేదీ: ఆదివారం 27-4-2025 పేజీలు : 12 E-mail:vajrabharathi@gmail.com



## తణుకు లో మొట్టమొదటి IIT Foundation School- Roots

THINK BEYOND THE SKY!

roots
School of Essential Faculties

Campus I : Sattirajuvari Street, TANUKU
Campus II : Iragavaram Road, Old Town, TANUKU
: (08819) 225988, 94408 64017

Pre-KG నుండి 10 వ తరగతి.

సరికొత్త లక్ష్యాల వైపు అడుగులు...

IIT- JEE / NEET లలోనే కాదు. SSC ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన roots విద్యార్థులు




| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | 591 P.MOHANYA | 590 Y.N. SHINY | 589 A.PAVAN |
| | | | 588 CH.MEENAKSHI | 588 N.P.SARIKA | 587 R.MAHESWARI |
| | | | 586 S.SARKAR | 585 CH.SRUTHI | 584 L.SARANYA |
| 582 B.SHANMUKHI | 582 Y.LASYASREE | 581 L.PAVITHRA | 581 D.SRISANTH | 580 K.TANISHKA | 580 M.PRANEETHA |
| 580 K.CHAKRADHAR | 579 G.PRASANNA | 579 K.HASINI | 579 P.JASMITHA | 579 A.KOTESWAR | 578 K.KEERTHANA |
| 578 CH.HARSHA | 576 G.MONIKA | 575 CH. SAI SRIJA | 575 G.MANIKANTA | 574 A.DINESH PAL | 574 G.V.KISHORE |
| 574 G.SANJAY | 574 G.VARDHAN | 574 N.P.SATHWIK | 572 V.NIHARIKA | 572 R.RAM CHARAN | 572 S.SIDDI MANIKANTA |
| 571 MD.SAIMA | 571 T.MANASA | 569 R.MONIKA | 569 CH.LOKESH | 568 CH.SRAVANI | 568 K.DEEPIKA |
| 567 R.NANDITHA | 567 V.NAGENDRA | 566 G.MANOJ | 566 U.MARUTHI | 565 CH.RESHMA | 564 M.SUMITH |
| 564 V.VIVEK | 562 G .VINAY | 562 J.SURESH | 562 K.ADITYA | 562 R.KARTHIKEYA | 561 D.SHREYA |
| 561 P.PRASAD | 561 T.RONALDO | 560 K.DIVYA | 560 V.SURYA KALA | 560 G.SIVA TEJA | 560 G.SANKAR |
| 560 N.NEERAJ | 558 N.CHANDRA | 557 G.KOMAL | 556 D.AKSHITA | 555 D.VARUN | 555 G.RUPESH |
| 554 P.CHAITRA | 553 S.LAKSHMI | 553 S.GOWTHAM | 552 A.GESVIN | 550 A.VAISHNAVI | ADMISSIONS are in progress |

అత్యధిక మార్కు - 596, హాజరైన విద్యార్థులు - 183

550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు - 69

500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు - 123

Maths లో 100 కు 100 సాధించిన విద్యార్థులు - 34

హాజరైన 183 మందిలో 123 మందికి 500 పైగా మార్కులు

ప్రతి ముగ్గురు విద్యార్థులలో ఇద్దరికి 500 పైగా మార్కులు

గత 4 సం॥లుగా SSC ఫలితాలలో roots సాధిస్తున్న అత్యధిక మార్కులు


| 21-22 | 22-23 | 23-24 | 24-25 |
|---|---|---|---|
| 586 | 588 | 590 | 596 |

విలేకరులు కావలెను
'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో
ఆంధ్ర ప్రదేశ్ మరియు
తెలంగాణ రాష్ట్రాలలో
అన్ని జిల్లాలకు, మండలాలకు
నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు,
మండల విలేకరులు కావలెను.
98498 39560

Cell : 98498 39560
RNI.No : APTEL/2021/80994
Dare to Write... Dare to fight

# వజ్రభారతి

vajrabharathi@gmail.com
ఎడిటర్ :
పమ్మి ఏడుకొండలు
సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక




సంపుటి : 4 సంచిక : 116 ఎడిటర్ : పి.ఏడుకొండలు వెల : 2 రూపాయిలు తేదీ: ఆదివారం 27 -4-2025 పేజీలు : 12 E-mail:vajrabharathi@gmail.com

## యువతకు ఉపాధి అవకాశాలు పైపైకి

15వ విడత రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోదీ వ్యాఖ్య

51వేల మందికి నియామక పత్రాల జారీ




న్యూఢిల్లీ: దేశ యువతకు ఉపాధి అవకాశాలు ప్రతిఏటా పెరిగేలా తమ ప్రభుత్వం విధానపర నిర్ణయాలు అమలుచేస్తోందని ప్రధాని మోదీ

2లో

## భారత్, పాక్‌లది వెయ్యేళ్ల పోరు!

ట్రంప్ వ్యాఖ్యలపై ట్రోలింగ్




న్యూయార్క్: భారత్, పాక్ తమ ఉద్రిక్తతలను అంతర్గతంగానే పరిష్కరించుకుంటాయమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆశాభావం వెలిబుచ్చారు. పోప్ అంత్యక్రియల నిమిత్తం

2లో

## పాక్ మళ్లీ కవ్వింపులు

నియంత్రణ రేఖ వెంబడి అర్ధరాత్రి కాల్పులు

మిషన్ రెడీ.. దేనికీ భయపడం: భారత ఆర్మీ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: పహల్గాం ఉగ్రదాడితో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు



2లో

# మత్స్యకారులకు సీఎం భరోసా

జీవితాల్లో వెలుగులు తెస్తానని హామీ

శ్రీకాకుళంలో 'మత్స్యకారుల సేవలో' ప్రారంభం

- 1,29,578 మంది లబ్ధిదారులకు 259 కోట్లు
- ఒక్కొక్కరి ఖాతాలో రూ. 20 వేలు జమ
- జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా ప్రణాళికలు
- 550 మత్స్యకార గ్రామాల దశ, దిశ మారుస్తా
- మీ కష్టాలను తెలుసుకునేందుకే వచ్చా
- వైసీపీ ప్రభుత్వం ఒక్కరినీ బాగుచేయలేదు
- పచ్చటి చెట్లు నరకడం.. పరదాలు కట్టడమే
- బుడగట్లపాలెం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

శ్రీకాకుళం (ఎచ్చెర్ల,) ఏప్రిల్ 26 : (వజ్రభారతి తెలుగు దినపత్రిక డెస్క్ శ్రీనివాస్ బత్రా ) ప్రభుత్వ పాలసీలతో ఆర్థికంగా పైకొచ్చిన వారు సమాజంలోని పేదలకు చేయూతనిచ్చి అన్ని విధాలా వారిని అభివృద్ధి చేసేలా చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం, బుడగట్లపాలెంలో

# ఎల్కతుర్తిలో నేడు బహిరంగ సభ



కేసీఆర్ సహా హాజరుకానున్న పార్టీ నేతలు

పునరుత్తేజమే లక్ష్యంగా దిశానిర్దేశం చేయనున్న భారాస అధినేత

ఎల్కతుర్తి కూడలిలో కేసీఆర్ భారీ కటౌట్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001లో ఆవిర్భవించి.. 13 ఏళ్లు ఉద్యమ పార్టీగా.. తొమ్మిదిన్నరేళ్లు అధికార పార్టీగా.. ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీగా భిన్నపాత్రలు పోషిస్తున్న భారత రాష్ట్ర సమితి (భారాస) రజతోత్సవ సంబరానికి సిద్ధమైంది. తెలంగాణ రాష్ట్ర సమితి (తెరాస)గా మొగ్గ తొడిగిన పార్టీ.. 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడగానే తొలి ప్రభుత్వంగా అధికారంలోకి వచ్చింది. ఎనిమిదేళ్ల తర్వాత జాతీయస్థాయిలో విస్తరించాలనే లక్ష్యంతో 2022లో 'భారాస'గా రూపాంతరం చెంది.. ఇప్పుడు రజతోత్సవ సభ ద్వారా తిరిగి సత్తా చాటేందుకు సన్నద్ధమైంది. పార్టీ అధినేత కేసీఆర్ ఆదివారం సాయంత్రం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే భారీ బహిరంగసభలో ప్రసంగించడం ద్వారా కార్యకర్తలను తిరిగి కార్యోన్ముఖులను చేయనున్నారు. గులాబీ దళం ఈ సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని విజయవంతం చేసే దిశగా పనిచేస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వరుసగా రెండు దఫాలు విజయాలతో అధికారం చేపట్టి..



# మద్యం దందా.. జగన్‌దే అంతా!

- సజ్జల శ్రీధర్‌రెడ్డి రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు
- సిండికేట్‌లో నాటి ముఖ్యమంత్రే ప్రధాన భాగస్వామి
- ఆయన ఆదేశాలతోనే అరబిందో ద్వారా ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌కు రూ. 45 కోట్ల రుణం
- సిండికేట్‌కు లంచాలు ఇవ్వాలనేది షరతు
- ఎస్పీవైలో డైరెక్టర్‌గా ఉన్నంతకాలం చెల్లించానన్న సజ్జల శ్రీధర్‌రెడ్డి
- తీసుకున్న రుణంలోనూ మిథున్‌రెడ్డికి రూ. 5 కోట్ల ముడుపులు
- సిట్ దర్యాప్తులో వెలుగులోకి..

2లో

# దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపే దిశగా కృషి




2లో

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత్ సమ్మిట్ వేదికగా ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి
- లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తో
- పాటు ప్రపంచ దేశాల నుంచి ప్రతినిధులు హాజరైన భారత్ సమ్మిట్
- దేశ చరిత్రలో రైతులకు అతిపెద్ద రుణమాఫీ
- 24 గంటల విద్యుత్తు ఉచితంగా అందిస్తూ భరోసా
- మహిళలు కు ఉచిత రవాణా సౌకర్యం ఏర్పాటు
- ప్రజలకు సన్నబియ్యం అందించే కార్యక్రమం విజయవంతం..
- ఆరోగ్యశ్రీ కింద ఐదు లక్షల నుంచి పది లక్షల పెంచాం..

హైదరాబాద్ ఏప్రిల్ 26 (వజ్రభారతి తెలుగు దినపత్రిక ప్రతినిధి శ్రీనివాస్ బత్రా) సంక్షేమం, పెట్టుబడులు, ఉద్యోగావకాశాల కల్పన, పర్యావరణ సమతుల్యతను సాధిస్తూ ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు

2లో


# నిష్పాక్షిక విచారణకు సహకరిస్తాం

సింధు జలాల్ని ఆపేస్తే దీటుగా బదులిస్తాం: షెహబాజ్

అన్నింటా హిందువులు, ముస్లింలు వేర్వేరు: మునీర్

పహల్గాంపై రెచ్చగొట్టేలా పాక్ నేతలు, సైన్యాధిపతి వ్యాఖ్యలు

ఇస్లామాబాద్: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఘటనపై పాక్ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలకు దిగారు. తమను అనవసరంగా ఆడిపోసుకోవద్దని, విచారణను నిష్పాక్షికంగా నిర్వహిస్తే సహకరిస్తామని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పారు. (భారత్) దుస్సాహసానికి ఒడిగడితే ఎలా రక్షించుకోవాలో తమకు తెలుసునన్నారు.



2లో

## పాక్ ఆర్మీ చీఫ్ కు ఆన్ లైన్ లో నిరసన సెగ

పహల్గామ్ ఉగ్రదాడికి నిరసనగా పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌పై తీవ్ర వ్యతిరేకత

దాడిలో 26 మంది మృతి చెందడంపై పాకిస్థాన్‌లో ఆగ్రహ జ్వాలలు

ఎక్స్ (ట్విట్టర్) పై నిషేధం ఉన్నా హ్యాష్‌ట్యాగ్‌లతో పాక్ పౌరుల నిరసన

దాడి వెనుక ఐఎస్ఐ హస్తం ఉందని, మునీర్ ఆదేశించారని మాజీ పాక్ ఆర్మీ అధికారి ఆరోపణ

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల చోటుచేసుకున్న ఘోర ఉగ్రవాద దాడి, పాకిస్థాన్‌లో అనూహ్య పరిణామాలకు దారితీసింది.

# మద్యం దందా.. జగన్‌దే అంతా!

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి: వైద్య పరీక్షల అనంతరం సజ్జల శ్రీధర్‌రెడ్డిని విజయవాడలోని ఏసీబీ కోర్టుకు తరలిస్తున్న పోలీసులు వైకాపా హయాంలో రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణానికి పాల్పడ్డ సిండికేట్‌లో నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన భాగస్వామి అని సిట్ దర్యాప్తులో తేలింది. నంద్యాలలోని ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ (డిస్టిలరీ) వ్యాపార పునరుద్ధరణ, అభివృద్ధి కోసం ఆ సంస్థకు అరబిందో గ్రూపు ద్వారా రూ.45 కోట్లు రుణమిప్పించింది జగనేనని వెల్లడైంది. 12 శాతం వడ్డీతో రుణం తిరిగి చెల్లించటంతో పాటు మద్యం సిండికేట్‌లో భాగస్వాములైన జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, రాజ్ కెసిరెడ్డి, నాటి సీఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిలకు నగదు రూపంలో ముడుపులు చెల్లించాలనే ఒప్పందంతో ఈ రుణం ఇప్పించినట్లు నిర్ధారణైంది. అరబిందో గ్రూపునకు ఆ అప్పు తిరిగి చెల్లించేందుకు ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ ఖాతా నుంచి డీకార్ట్ లాజిస్టిక్స్, సన్‌హౌక్ ల్యాబ్స్ ఖాతాల్లోకి ప్రతి నెలా రూ.కోటి చొప్పున రూటింగ్ చేసినట్లు స్పష్టమైంది. ఇదే కాకుండా ఒప్పందం మేరకు మద్యం సిండికేట్‌కు కూడా ఎప్పటికప్పుడు ముడుపులు అందజేసినట్లు తేలింది. మద్యం కుంభకోణం కేసులో ఆరో నిందితుడి (ఏ6)గా ఉన్న ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ నాటి డైరెక్టర్ సజ్జల శ్రీధర్‌రెడ్డే తమ విచారణలో ఈ విషయాలన్నీ వెల్లడించారని సిట్ పేర్కొంది. మద్యం కుంభకోణం కేసులో శ్రీధర్‌రెడ్డిని శుక్రవారం అరెస్టు చేసిన సిట్ అధికారులు.. శనివారం మధ్యాహ్నం విజయవాడలోని ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఆయనకు మే 6 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ న్యాయాధికారి ఆదేశాలిచ్చారు. సిట్ అధికారులు న్యాయస్థానానికి సమర్పించిన రిమాండ్ రిపోర్టులో ఇప్పటి వరకూ దర్యాప్తులో వెలుగుచూసిన అంశాలు, ఈ కుంభకోణం వెనుక కుట్ర, ముడుపుల వసూళ్లు, సజ్జల శ్రీధర్‌రెడ్డి పాత్ర గురించి ప్రస్తావించారు.

## నిష్పాక్షిక విచారణకు సహకరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

హిందువులు, ముస్లింలు ఏ విధంగానూ ఒక్కటి కాదని, రెండుదేశాల సిద్ధాంతమే మేలని పాకిస్థాన్ సైన్యాధిపతి అసీం మునీర్ మరోసారి వివాదాస్పదంగా మాట్లాడారు. సింధు జలాలు తమకు రాకుండా అడ్డుకుంటే రక్తం ఏరులై పారుతుందని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) ఛైర్మన్ బిలావల్ భుట్టో హెచ్చరించారు. శనివారం వీరంతా ఈ మేరకు స్పందించారు. ఖైబర్-పఖ్తుంఖ్వా ప్రావిన్సులో 'పాకిస్థాన్ మిలిటరీ అకాడమీ' (పీఎంయే) శిక్షణార్థుల పాసింగ్‌అవుట్ పరేడ్‌ను ఉద్దేశించి షెహబాజ్, మునీర్ ప్రసంగించారు. సింధు ప్రావిన్సులోని సుకుర్‌లో బహిరంగ సభలో భుట్టో మాట్లాడారు. తాజా ఉగ్రదాడి ఘటనలో పాక్ ప్రమేయమే లేదని చెప్పేందుకు, తిరిగి భారత్‌పై బురద జల్లేందుకు వీరంతా ప్రయత్నించారు. పహల్గాంపై ఒక బాధ్యతాయుత దేశంగా తటస్థ, పారదర్శక, విశ్వసనీయ విచారణకు సహకరిస్తామని షెహబాజ్ చెప్పారు. "ఈ ఘటనలో మనపై వేస్తున్న నిందల్ని ఆపాలి. సింధు జలాల పంపిణీ ఒప్పందాన్ని రద్దు చేయాలని ప్రయత్నించినా, పాక్‌కు రావాల్సిన నీటి ప్రవాహాన్ని అడ్డుకోవాలని చూసినా దానికి పూర్తిస్థాయిలో దీటుగా బదులిస్తాం. ఎలాంటి దుస్సాహసం ఎదురైనా దేశంలో ప్రతి అంగుళాన్ని కాపాడుకోగల సత్తా పాక్ సైన్యానికి ఉంది. శాంతికే మన ప్రాధాన్యం. దానిని బలహీనతగా పరిగణించకూడదు. ఉగ్రవాదుల వల్ల 90 వేల మందిని పాక్ కోల్పోయింది. విశ్వసనీయ విచారణ జరపకుండా, పక్కా ఆధారాల్లేకుండా భారత్ మనపై ఆరోపణలు చేస్తోంది" అని షెహబాజ్ ఆక్రోశం వెళ్లగక్కారు. అసీం మునీర్ మాట్లాడుతూ- హిందువులు, ముస్లింలు పూర్తిగా భిన్నమైనవారని, రెండు దేశాల సిద్ధాంతమే దానికి పరిష్కారమని అభిప్రాయపడ్డారు.

## పాక్ ఆర్మీ చీఫ్ కు ఆన్ లైన్ లో నిరసన సెగ

(మొదటి పేజీ తరువాయి)

ఈ దాడి వెనుక తమ దేశ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ హస్తం ఉందంటూ ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, ఆయనపై సొంత దేశ ప్రజల నుంచే తీవ్ర స్థాయిలో విమర్శలు, నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటన పాకిస్థాన్ అంతర్గత రాజకీయాల్లో, సైనిక నాయకత్వంపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని మరోసారి బహిర్గతం చేసింది. పహల్గామ్ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడం, మరో 17 మంది గాయపడటం వంటి దారుణమైన వివరాలు వెలుగులోకి రావడంతో పాకిస్థానీయుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. దేశంలో ప్రముఖ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' (గతంలో ట్విట్టర్)పై నిషేధం అమల్లో ఉన్నప్పటికీ, దాన్ని సైతం ధిక్కరించి వేలాది మంది తమ నిరసన గళం విప్పుతున్నారు. అసిమ్ మునీర్ రాజీనామా చేయాలి, సైనిక ఫాసిజం నీడలో పాకిస్థాన్, అప్రకటిత మార్షల్ లా, సైనిక వ్యాపారాలను బహిష్కరించండి వంటి హ్యాష్‌ట్యాగ్‌లు ఎక్స్‌లో హోరెత్తాయి. పాకిస్థాన్ ఆర్మీ మాజీ అధికారి ఆదిల్ రాజా చేసిన ఆరోపణలు ఈ దుమారానికి మరింత ఆజ్యం పోశాయి. "పహల్గామ్‌పై దాడి చేయాల్సిందిగా ఐఎస్ఐని ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ ఆదేశించారు" అని ఆయన ఎక్స్ వేదికగా సంచలన ఆరోపణ చేశారు. అంతటితో ఆగకుండా, మునీర్‌ను వెంటనే ఆర్మీ చీఫ్ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అనేక మంది నెటిజన్లు ఇదే తరహా అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. "మునీర్‌ను తొలగించండి, ఇమ్రాన్ ఖాన్‌ను విడుదల చేయండి, పాకిస్థాన్‌ను రక్షించండి" అని ఓ యూజర్ చేసిన పోస్ట్ వైరల్ అయింది. "అసిమ్ మునీర్‌ను తక్షణమే తొలగించాలి, ఆయన సొంత దేశానికే ప్రమాదకారి" అని మరో యూజర్ తీవ్రంగా వ్యాఖ్యానించారు.

## భారత్, పాక్‌లది వెయ్యేళ్ల పోరు!

(మొదటి పేజీ తరువాయి)

వాటికన్ వెళ్తూ శుక్రవారం ఎయిర్‌ఫోర్స్‌వన్ విమానంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆ క్రమంలో హాస్యాస్పద వ్యాఖ్యలు చేశారు. "భారత్, పాక్‌కు ఇది కొత్తేమీ కాదు. కశ్మీర్ కోసం ఇరుదేశాల మధ్య వెయ్యేళ్లకు పైగా పోరు నడుస్తోంది. బహుశా 1,500 ఏళ్లుగా అనుకుంటా"అని చెప్పుకొచ్చారు. అంతేగాక పహల్గాం ఉగ్ర దాడిలో 30 మందికి పైగా పర్యాటకులు మరణించారంటూ సంఖ్యను కూడా తప్పుగానే చెప్పారు. ట్రంప్ వ్యాఖ్యలను నెటిజన్లు ఒక రేంజ్‌లో ట్రోల్ చేస్తున్నారు. కశ్మీర్ ఘర్షణల గురించి ట్రంప్‌కు తెలిసినంతగా బహుశా ఇంకెవరికీ తెలియదేమో అంటూ ఒకరు వ్యంగ్యంగా కామెంట్ చేశారు. "అవునా! నేనింకా పాకిస్తాన్ 1947లో పురుడు పోసుకుందనే అపోహలో ఉన్నా"అని మరొకరు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## యువతకు ఉపాధి అవకాశాలు పైపైకి

పునరుద్ఘాటించారు. 15వ విడత రోజ్‌గార్ మేళలో భాగంగా శనివారం దేశవ్యాప్తంగా వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో కొత్తగా ఉద్యోగాలు పొందిన 51,000 మందికి నియామక పత్రాలను మోదీ వర్చువల్‌గా అందజేసి ప్రసంగించారు. "అత్యంత వేగంగా వృద్ధిచెందుతున్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ కొనసాగుతోందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ సైతం స్పష్టంచేసింది. దేశంలోని ప్రతి రంగంలోనూ ఉపాధి అవకాశాలు ఏటికేడు పెరుగుతూనే ఉంటాయి.

# మత్స్యకారులకు సీఎం భరోసా

(మొదటి పేజీ తరువాయి)

మత్స్యకారుల సేవలో పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ప్రజావేదిక సభలో జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. 'రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలి. పేదలకు ప్రభుత్వ పథకాలు అందివ్వడమే కాకుండా మార్గదర్శుల ద్వారా సాయం అందించి అన్ని విధాలా పైకి తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. మార్గదర్శులు దత్తత తీసుకున్న కుటుంబాలకు ఏం చేస్తున్నాయో కూడా సమీక్ష చేస్తాం. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నది నా లక్ష్యం. అన్ని విధాలా ఆర్థికంగా పైకొచ్చిన వారు పేద కుటుంబాలను ఆదుకుంటే సమాజంలో అసమానతలు ఉండవు.' అని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతరం మార్గదర్శులకు సీఎం చంద్రబాబు శాలువాలు కప్పి సన్మానం చేశారు.

మత్స్యకారులకు ఎప్పుడూ అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమే.శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం బోడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర గారు పాల్గొన్నారు.

- ఎన్ని కష్టాలున్నా.. మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో భృతి అందజేస్తున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు.మత్స్యకార కుటుంబాలు మొదటి నుండి టీడీపీతోనే ఉన్నాయి.

మత్స్యకారుల గురించి నిత్యం ఆలోచించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. నాయకుడు మన చంద్రబాబు నాయుడు మాత్రమే. మత్స్యకారులకు అండగా



నిలవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేసింది. వేట నిషేధ సమయంలో అందించే భృతి రూ.4000తో ప్రారంభించి నేడు ఏకంగా రూ.20 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. సుమారు 1.30 లక్షల మందికి వేట నిషేధ భృతి అందించిన ఘనత మనదే. ఒకప్పుడు 50 సంవత్సరాలకే పెన్షన్ అందించాం.వలలు, పడవలు సహా అనేక రకాలైన పనిముట్లను మత్స్యకారులకు సబ్సిడీతో అందించాం.

జీవో 217 రద్దు చేసి మత్స్యకారుల జీవనాన్ని కాపాడిన ఘనత మన ప్రభుత్వానిదే.జగన్ రెడ్డి ఐదేళ్లు మత్స్యకారులను మోసం చేశాడు.

పథకాలన్నీ నిలిపివేసి, కేంద్ర ప్రభుత్వ నిధుల్ని కూడా దూరం చేసి దగా చేశారు.

ఫిష్ ఆంధ్ర పేరుతో మత్స్యకారుల నిధుల్ని దోపిడీ చేశాడు.మత్స్యకారులకు గృహ నిర్మాణం కోసం అదనపు సాయం అందించిన ఘనత మనదే.మత్స్యకారులకు మెరుగైన ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కేంద్ర పథకాలు అన్నీ పునరుద్ధరిస్తున్నాం మత్స్యకారులకు అండగా నిలిచినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి మా మత్స్యకార కుటుంబాలు తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

**బంగారు కుటుంబానికి ఎంపికైన వారు మాట్లాడుతూ....**

అలుపు లచ్చమ్మ : నా భర్త ఉపాధి కోసం గుజరాత్ వెళ్లారు. నేను ఇంటి వద్దే ఉంటూ పిల్లల్ని చూసుకుంటాను. మాది పేద కుటుంబం.

**సూరాడ అప్పన్న:** మా అమ్మనాన్న లేరు. మా అక్కకు 15 ఏళ్ల క్రితం పెళ్లైంది. కానీ రెండేళ్లకే మానసిక సమస్యను ఎదుర్కోవడం వల్ల ఆమెను భర్త వదిలేశారు. ప్రస్తుతం ఆమె, పిల్లలు మా వద్దే ఉంటున్నారు. నా భార్య బీఎస్సీ కంప్యూటర్ చేసింది. నేను, నా తమ్ముడు వేటకు వెళ్లి మా కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. 8 మందిమి కలిసి ఒకింట్లో ఉంటున్నాం. మా అక్కకు పెన్షన్ ఇప్పించిండి.

**సీఎం:** మీ సోదరికి వెంటనే పింఛన్ అందిస్తాం. ఇల్లు నిర్మిస్తాం.

గురిపూడి శ్రీరామ మూర్తి : నేను ఉపాధ్యాయుడిగా పని చేసి రిటైర్డ్ అయ్యాను. ఈ ప్రాంతంలో డిగ్రీ, పీజీ, డిప్లమో, అగ్రికల్చర్, వెటర్నరీ కోర్సులతో కాలేజీ పెట్టాం. రాష్ట్ర ప్రగతిలో ప్రజల భాగస్వామ్యం పెరిగితే మరింత అభివృద్ధి చెందుతుందని సీఎం చంద్రబాబు ఆలోచన. నేను 25 కుటుంబాలను దత్తత తీసుకుంటాను. అప్పన్న ఇంట్లో కంప్యూటర్ ఏర్పాటు చేసి ఆయన భార్యకు నైపుణ్యం పెంచి మా వ్యవసాయ కళాశాలలో కంప్యూటర్ ఆపరేటర్‌గా, ప్రోగ్రామర్‌గా అవకాశం కల్పిస్తాం. వారి పిల్లలను మా కాలేజీలో ఉచితంగా చదివిస్తాం.

**పీవీఎస్ రామ్మోహన్:** నేను కూడా సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చాను. 1995-2004 మధ్య సీఎం చంద్రబాబు ఐటీ స్కిల్ డెవలెప్మెంట్ కార్యక్రమం చేపట్టారు. మేము అబ్రాడ్‌లో కంపెనీ పెట్టాం.

# దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపే దిశగా కృషి

ప్రజా ప్రభుత్వం చేపట్టిన మిషన్‌లో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత్ సమ్మిట్ వేదికగా ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశారు. దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలపడానికి పారదర్శకమైన సంస్కరణలతో, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఇంకా ఎంతో చేయాల్సి ఉందని చెప్పారు. అందుకోసం "తెలంగాణ రైజింగ్" బ్రాండ్ అంబాసిడర్లుగా రాష్ట్ర గొప్పతనాన్ని, ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటాలని సదస్సును ఉద్దేశించి కోరారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తో పాటు ప్రపంచ దేశాల నుంచి ప్రతినిధులు హాజరైన భారత్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని, సంక్షేమ పథకాలను, మరియు సమగ్ర అభివృద్ధి లక్ష్యాలను వివరించారు. "విద్యార్థులు, కార్మిక సంఘాలు, రైతులు, మహిళల నాయకత్వంలో దశాబ్దాల పాటు జరిగిన పోరాటాల ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. మొదటి దశాబ్దంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరకపోవడంతో ఏర్పడిన నిరాశను తొలగించడానికి ప్రజా ప్రభుత్వం ఆ వర్గాల ఆశలను నెరవేర్చే స్పష్టమైన లక్ష్యంతో పనిచేస్తోంది. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. 20 వేల కోట్ల రూపాయలతో 25 లక్షలకుపైగా రైతులకు రుణమాఫీ చేసి దేశ చరిత్రలోనే అతిపెద్ద రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేశాం. సేద్యానికి 24 గంటల ఉచిత విద్యుత్‌తో పాటు రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ. 12 వేలు పంట పెట్టుబడి సహాయం, భూమి లేని వ్యవసాయ కార్మికుల కుటుంబానికి కూడా రూ. 12 వేల మద్దతుని ప్రభుత్వం అందిస్తోంది. ధాన్యానికి కనీస మద్దతు ధరతో పాటు ప్రతి క్వింటాలుపై రూ. 500 అదనపు బోనస్ అందిస్తూ రైతాంగానికి అండగా నిలుస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాం. యువతకు నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని స్థాపించాం. గతంలో ఉద్యోగ నియామకాలు లేని పరిస్థితిని సవరిస్తూ, ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 5 లక్షల మంది యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించబోతున్నాం. దావోస్, అమెరికా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్‌లలో పెట్టుబడి సమ్మిట్ల ద్వారా రాష్ట్రానికి రూ. 2.5 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. వీటి ద్వారా ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తున్నాం. తెలంగాణ వేగంగా పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థ, అత్యధిక స్వంత పన్ను వసూళ్లు, జీసీసీలు, డేటా సెంటర్లు, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో అభివృద్ధితో పాటు దేశంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపాలని యత్నిస్తున్నాం. తెలంగాణ సంస్కృతిలో మహిళలకు సమాన గౌరవం ఉండాలన్న లక్ష్యంతో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాం. 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం అందిస్తున్నాం. ప్రభుత్వం రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది సభ్యులను కోటికి పెంచడమే కాకుండా వారిని కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. అందులో భాగంగా మహిళలకు సోలార్ పవర్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, మరియు ప్రీమియం రిటైల్ ఔట్‌లెట్లలో షాపులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, బస్సులను కేటాయించడం వంటి అనేక చర్యలు చేపట్టాం తెలిపారు. విద్య, ఆరోగ్యం ప్రాధాన్యతా రంగాలుగా ఎంచుకున్న ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద చికిత్సకయ్యే ఖర్చును రూ. 10 లక్షలకు పెంచడం, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఇప్పటికే వెయ్యి కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించాం. కాలుష్యం నుంచి హైదరాబాద్ నగరానికి విముక్తి కల్పించడానికి ప్రభుత్వం మూసీ పునరుజ్జీవ కార్యక్రమం చేపట్టింది. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో పాటు రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టులు చేపట్టడం జరిగింది. ఓబీసీ జనగణన చేసి దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఎస్సీ ఉప కులాల వర్గీకరణ పూర్తి చేయడంలో కూడా దేశంలోనే మొదటి రాష్ట్రం తెలంగాణయే. ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కరించడానికి పారదర్శకమైన పద్ధతిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం సరికొత్త సంక్షేమ విధానాన్ని రూపొందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి గారు వివరించారు. అనంతరం రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్ చర్చలపై 44 అంశాలతో కూడిన "హైదరాబాద్ తీర్మానం" విడుదల చేశారు. అని తెలిపారు.

# పాక్ మళ్లీ కవ్వింపులు

తీవ్ర స్థాయికి చేరుకున్న వేళ..సరిహద్దుల్లో ఉద్రిక్తత కొనసాగుతున్నది. దాయాది సైన్యం వరుసగా రెండో రోజు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి కవ్వింపులకు పాల్పడింది. నియంత్రణ రేఖ వెంబడి పలు ప్రాంతాల్లో కాల్పులు జరిపింది. దీన్ని భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. ఏప్రిల్ 25-26 అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకున్నట్టు రక్షణశాఖ అధికారులు శనివారం వెల్లడించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదని, ఎవరికీ గాయాలు కాలేదని వెల్లడించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకునేందుకు సిద్ధమవుతున్నట్టు కనిపిస్తున్నది. మిషన్ రెడీ..అంటూ శనివారం ఓ వీడియోను 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. 'ఎప్పుడైనా, ఎలాగైనా, దేనికీ భయపడం. ఏదీ మమ్మల్ని ఆపదు. ఎల్లప్పుడు సిద్ధంగానే' అంటూ జవాన్ల విన్యాసాలను ఆ వీడియోలో చూపించింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతి చర్యగా సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలన్న భారత్ నిర్ణయంపై పాకిస్థాన్ మాజీ విదేశాంగ మంత్రి, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ(పీపీపీ) చైర్మన్ బిలావల్ భుట్టో జర్దారీ శుక్రవారం తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. సింధూ నది తమ సొంతమని, అది ఎప్పటికీ తమదేనని సింధ్ ప్రావిన్సులోని సుక్కూర్‌లో ఓ బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన ప్రకటించారు. 'అందులో(సింధూ నదిలో) మా నీళ్లయినా పారుతాయి లేక మీ(భారత్) రక్తమైనా పారుతుంది' అంటూ ఆయన భారత్‌ను హెచ్చరించారు. పాకిస్థాన్‌పై భారత్ దౌత్యపరమైన ఆంక్షలు విధించిన నేపథ్యంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, భుట్టో జర్దారీ మధ్య అత్యవసర సమావేశం జరిగింది. పీపీపీ చైర్మన్ బిలావల్ భుట్టో జర్దారీ హెచ్చరికలపై కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ శనివారం తీవ్రంగా స్పందించారు. ఆయన(జర్దారీ) ప్రకటన విన్నానని, నీళ్లు ఎక్కడైనా ఉంటే దూకమని ఆయనకు చెప్పండి అంటూ పూరీ విలేకరుల వద్ద వ్యాఖ్యానించారు.

# ఎల్కతుర్తిలో నేడు బహిరంగ సభ

మూడోసారి ఓటమి చెందిన భారాస.. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ప్రతిపక్ష పాత్రలో భాగంగా.. ముఖ్యనాయకులు ప్రభుత్వంపై పోరాటంలో చురుగ్గా పాల్గొంటూ ప్రజలకు దగ్గరయ్యేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారు. రజతోత్సవ బహిరంగసభ భారాస మళ్లీ తన వైభవాన్ని పొందడానికి ఓ మైలురాయి కాగలదని పార్టీ నేతలు ఆశిస్తున్నారు.

**ఆది నుంచీ వ్యూహాత్మకంగానే..**

తెరాస రాజకీయ ప్రస్థానంలో కేసీఆర్ ప్రతి అడుగూ వ్యూహాత్మకంగానే సాగింది. 2001లో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి.. తిరిగి సిద్దిపేట నుంచి గెలుపొంది తెలంగాణ భావ వ్యాప్తికి బీజం వేశారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వంటి మేధావుల సహకారంతో.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రాధాన్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఉద్యమ పార్టీగా తెరాస గుర్తింపు పొందింది. 2014లో రాష్ట్రాన్ని సాధించేదాకా అనేక రాజకీయ ఎత్తుగడలతో ఉద్యమాన్ని నడిపింది. 2004లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని పోటీ చేయడమే కాకుండా ప్రభుత్వంలోనూ చేరింది. 2006లో కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి బయటకు వచ్చి ఆందోళనల ద్వారా ఒత్తిడి పెంచింది. 2009 ఎన్నికల్లో తెలుగుదేశంతో పొత్తు పెట్టుకొని పోటీ చేసింది. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, తెలంగాణ కోసం రాజకీయ జేఏసీ ఏర్పాటు, కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం తెలంగాణ ఇస్తున్నట్లు ప్రకటించడం, 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ పార్లమెంటు చట్టం చేయడంతో ఉద్యమ దశ ముగిసింది.

**పునరుత్తేజం కల్పించే దిశగా..**

తెరాసతో పాటు కాంగ్రెస్, భాజపా, సీపీఐ ఇలా అన్ని ప్రధాన పార్టీలు తెలంగాణ రాష్ట్రం కోసం ఆయా పార్టీల నేతలపై ఒత్తిడి పెంచాయి. అయితే తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యమ పార్టీగా తెరాసకే రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారు. రెండోసారి 2018 ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించిన తెరాస.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక స్థానాలను కోల్పోయింది. ఈ ఎన్నికలకు ముందే మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో విస్తరించడానికి ప్రత్యేక కమిటీలు నియమించడం, సభలు ఏర్పాటు చేయడం ద్వారా జాతీయ పార్టీగా రూపాంతరం చెందేందుకు తెరాస.. భారాసగా మారింది. తర్వాత జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోవడం పార్టీ శ్రేణులను తీవ్ర నిరాశకు గురిచేసింది. అయితే కొద్ది రోజులకే పార్టీ నాయకత్వం ప్రత్యేకించి.. కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు ప్రభుత్వ విధానాలపై పోరాటంలో నిమగ్నమయ్యారు.

# తల్లి పాలే బిడ్డలకు ఆరోగ్యకరం

## పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని గర్భిణీలు తప్పనిసరిగా తీసుకోవాలి

## ఆరోగ్యమే మనిషికి నిజమైన సంపద ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి,వజ్ర భారతి ఏప్రిల్ 26:-** పుట్టిన బిడ్డకు తల్లిపాలే ఎంతో ఆరోగ్యకరమని,పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో నీ జానకీ రామయ్యా కళ్యాణ మండపంలో, శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన,పోషన్ పక్వాడ పోషకాహార పక్షోత్సవాల వేడుకల్లో భాగంగా, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డ పుట్టి రెండు సంవత్సరాల వరకు, సుమారు 1000 రోజుల సంరక్షణ చేపట్టడానికి, ఈ పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం 2019 నుంచి అమలు చేస్తోందని తెలిపారు . మహిళ శిశు సంక్షేమం కోసం దేశ వ్యాప్తంగా 28 రాష్ట్రాల్లో, సుమారు 23 లక్షల మందికి పైగా అంగన్ వాడి కార్యకర్తలు పనిచేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమం కోసం, కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేస్తోందని తెలిపారు. గ్రామాల్లో ప్రతి గర్భిణీ మహిళ మొదటి రోజు నుంచే ఐరన్ టాబ్లెట్స్ టీకాలు, పోషక ఆహారం తప్పనిసరిగా తీసుకొని తల్లి ,బిడ్డ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. మంచి ఆరోగ్యమే మనిషికి నిజమైన సంపద అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీ మహిళ మంచి పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. హెల్త్ ఈజ్ వెల్త్ అంటే ఆరోగ్యమే నిజమైన సంపదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పూర్వకాలంలో చిరుధాన్యాలతో మంచి ఆహారాన్ని తీసుకోవడం వల్ల,మన పెద్దలు ఎంతో ఆరోగ్యకరంగా జీవితాన్ని సాగించారని పేర్కొన్నారు. నేటి కాలంలో సరైన పోషకాహారాన్ని తీసుకోకపోవడం వల్లే,అనేక జబ్బులకు గురవుతున్నారని గుర్తు చేశారు. మహిళలు గర్భిణీ సమయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకొని,బిడ్డ సంరక్షణ చర్యలు తీసుకోవాలని మహిళలకు సూచించారు. గర్భిణీ సమయంలో తగిన ఆరోగ్య సంరక్షణ కోసం వైద్యులను సంప్రదించి కాల్షియం ఐరన్ మాత్రలు టీకాలు పొందాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. మహిళా శిశు సంక్షేమమే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 15 మంది గర్భిణీ మహిళలకు,ఎమ్మెల్యే చేతుల మీదుగా శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు పోషక విలువలు అమలు చేయడంలో,అత్యంత ప్రతిభ కనబరిచిన అంగన్వాడి సెంటర్లకు, ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు వచ్చిన మండలాలకు, మెమొంటో బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి శ్రీదేవి సిడిపిఓ గాయత్రి, సీఐ సునీత ఐసిడిఎస్ సూపర్వైజర్లు కౌశల్య, సాయి భారతి,పుష్పలత,పిడి పద్మావతి, అధ్యక్షురాలు పద్మావతి పుట్టపర్తి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు,కూటమి పార్టీల నాయకులు టీడీపీ నాయకులు రామారావు,సామకోటి ఆదినారాయణ,పిసి గంగన్న, బెస్త చలపతి,మహమ్మద్ రఫీ, అంబులెన్స్ రమేష్ ఒలిపి శ్రీనివాసులు,శ్రీరామ్ రెడ్డి,పుల్లప్ప, కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## మే 3వ తేదీన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం

**భీమవరం , వజ్రభారతి,ఏప్రిల్ 26, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** మే 3వ తేదీన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ , ఐ ఆర్ సి ఎస్ అధ్యక్షులు చదలవాడ నాగరాణి శనివారం తెలిపారు. జిల్లా ఐ.ఆర్.సి.ఎస్ వార్షిక సర్వసభ్య సమావేశం మే 3 ఉదయం 11.00 గంటలకు కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఈనెల 28,వ తేదీ ప్రజాసమస్యల పరిష్కారవేదిక ( పోజిఆర్ఎస్) మీకోసం యదావిధి



**భీమవరం, వజ్రభారతి, ఏప్రిల్ 26, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** ప్రజల యొక్క సమస్యలు పరిష్కరించుటకు ప్రభుత్వం వారు ఏర్పాటుచేసిన ప్రజాసమస్యల పరిష్కారవేదిక ( పోజిఆర్ఎస్) మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం తెలిపారు. సోమవారం యదావిధిగా జరుగునని తెలియజేశారు .అలాగే "1100 మీకోసం కాల్ సెంటర్" ద్వారా కూడా మీ యొక్క పిర్యాదులను నమోదు చేయుట, నమోదు అయిన ఫిర్యాదుల స్థితిని/ సమాచారమును తెలుసుకొనుట , ఫిర్యాదు సాధారణ విచారణ కొరకు సదరు కాల్ సెంటర్ ను ఉపయోగించుకోగలరు. ప్రతి రెవెన్యూ డివిజన్ యందు రెవెన్యూ డివిజన్ అధికారులు , అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అన్ని మండలములలో తహాశీల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు , వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, అలాగే అన్ని మున్సిపాలిటిల్లో మున్సిపల్ కమీషనర్లు, అన్ని శాఖల మున్సిపల్ స్థాయి అధికారులు ది.28.04.2025వ తేదీన ప్రజాసమస్యల పరిష్కారవేదిక మీకోసం కార్యక్రమము నిర్వహించి ప్రజా సమస్యలపై పిర్యాదులు స్వీకరిస్తారు. కావున జిల్లాలోని ప్రజలందరూ సోమవారం .28 వ తేదీన అన్ని మండలాలు, మునిసిపాలిటీలు, రెవెన్యూ డివిజనల్ , జిల్లా కలెక్టర్ వారి కార్యాలయములో నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కారవేదిక ,మీకోసం కార్యక్రమమును వినియోగించుకోవలసినదిగా తెలియజేశారు.



## ముద్రగడగను కలిసిన రౌతులపూడి వైఎస్ఆర్సిపి నాయకులు...

**రౌతులపూడి వజ్రభారతి ప్రతినిధి సలీమ్, ఏప్రియల్ 26 :** రౌతులపూడి మండలంలోని ములగపూడి రాజవరం గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు ఈరోజు ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కన్వీనర్ ముద్రగడ గిరిబాబుని తెలిపారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు నాయకులతో మండలంలోని సమస్యలను అడిగి తెలుసుకోన్నారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం చేయడానికి పనిచేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములగపూడి వైఎస్ఆర్సిపి నాయకులు అంకం రెడ్డి సతీష్, రాజవరం నాయకులు సోమరౌతు వివేక్ కీర్తి, రౌతులపూడి వైఎస్ఆర్సిపి నాయకులు సుర్ల సత్యనారాయణ పాల్గొన్నారు

## గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించిన తణుకు చెందిన అన్నా చెల్లెలు




**తణుకు, వజ్ర భారతి, ఏప్రిల్ 26 :** పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణంలోని పాత వూరు, ఇరగవరం రోడ్ లో బద్దా దీపక్ కుమార్ మరియు క్రిస్సీ ఏంజెలినా అను ఇద్దరూ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకున్నారు. విజయవాడలోని హలెల్ మ్యూజిక్ స్కూల్ ద్వారా 2024 డిసెంబరు 1వ తేదీన 18 దేశాల్లోని 1046 మంది కీబోర్డ్ తో స్వరాలు వాయించి ఈ రికార్డును సొంతం చేసుకున్నారు ఈనెల 25న సంబంధిత సర్టిఫికెట్స్ మరియు మెడల్స్ ను వ్యవస్థాపకులు పాస్టర్ అగస్టీన్ చేతుల మీదుగా అందుకున్నారు.

## ఓ ఎన్ జి సి ఓడలరేవు గ్రామ ప్రజల డిమాండ్స్ పరిష్కరించాలి...

### సిపిఎం పార్టీ డిమాండ్...



అల్లవరం,వజ్ర భారతి ఏప్రిల్26:ఓడలరేవు గ్రామ ప్రజలు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు,గ్రామ అభివృద్ధి చేయాలని కోరుతూ ఓ ఎన్ జి సి సంస్థ వద్ద ధర్నా చేస్తున్న సిభిరాన్ని శనివారం సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు,జిల్లా కమిటీ సభ్యులు జి దుర్గాప్రసాద్,పశ్చిమాల శివకుమార్ సందర్శించి గ్రామ ప్రజలు చేస్తున్న రిలే దీక్షకు సంఘీభావాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఓఎన్ జి సీ సంస్థ గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా ఓడలరేవు గ్రామము నుండి ఓ ఎన్ జి సి సంస్థ కోట్ల రూపాయలు సంపద దోచుకుంటున్నారు తప్ప,గ్రామాన్ని అభివృద్ధి చేయకపోవడం చాలా బాధాకరమని గ్రామంలో రోడ్లు మౌలిక వసతులు కల్పించవలసిన బాధ్యత ఓఎన్ జిసి సంస్థపై ఉందని అంతేకాకుండా స్థానికులకు యువతకు 70% ఓఎన్ జిసి సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.గతంలో ఓ ఎన్ జి సి సైట్ ప్రారంభం దశలో గ్రామాలకు కొన్ని హామీలు ఇచ్చారని హామీలు ఇప్పటికీ అమలు కాలేదు అని దీన్ని రాజకీయ నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే వాళ్ల వ్యక్తిగతంగా లబ్ధి పొందడం తప్ప గ్రామాన్ని అభివృద్ధి చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఓ ఎన్ జి సి సంస్థతో మాట్లాడి గ్రామములో మౌలిక వసతులు సి సి రోడ్లు,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజలు చేస్తున్న ఉద్యమానికి ఎల్లవేళలా సహాయ సహకార అందిస్తామని సిపిఎం పార్టీ నాయకులు అన్నారు.ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు పి శివ,గ్రామస్తులు నాతి లెనిన్ బాబు,కొప్పాడి రామకృష్ణ,పొన్నమండ యేసుబాబు,కొల్లాటి శ్రీను,ఇలింగి శ్రీను,పెమ్మని వెంకటరామారావు,గుబ్బల నాగేశ్వరరావు తదితరులు పాల్గోన్నారు.

# నక్కల కాలువపై భారీగా మట్టి దోపిడీ...

## సుమారు ఐదు గ్రామాలకు తీవ్ర ముంపునకు గురయ్యే ప్రమాదం..నిద్రపోతున్న అధికారులు



ఆచంట , వజ్రభారతి, ఏప్రిల్ 26, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకు హెచ్చు మీరుతున్నాయి. మట్టి తరలింపు ఆక్రమణల పెద్ద ఎత్తున జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆచంట నియోజకవర్గం ఆచంట శివారు నక్కల కాలువ, గుమ్మలూరు రాయగొప్ప, నక్కల కాలువ లో మట్టి తవ్విన ప్రాంతాలను సిపిఎం బృందం పర్యటించారు. ఈ సందర్భంగా వీరికి ఆసక్తికరమైన విషయాలను రైతులని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నక్కల కాలువలు అనుమతి లేకుండా పరిమిషన్ ఇచ్చిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి, కుంగిపోయిన నక్కల కాలువ గట్టును ప్రతిష్ట పరచాలి, మట్టి తవ్వకాలపై పరిమిషన్ ఇచ్చిన అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం గోపాలన్ మాట్లాడుతూ మట్టి తరలింపు అక్రమణాలు పెద్ద ఎత్తున జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు, దీని వెనుక ఆంతర్యమేమిటిని ఆయన ప్రశ్నించారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు రాజకీయ ఒత్తులకు తలొగ్గి మౌన వ్రతం వహిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఆక్రమణల వెనుక మామూళ్లు కదే ఉందని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాలు బోదే గట్లు కాలువ గట్లు, మట్టిని తీసుకుని పోతున్న కనీసం ఆ వైపు కన్నెత్తి చూడడం లేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ స్థలాలను కొందరు పెద్ద ఎత్తున ఆక్రమణలకు పాల్పడి మట్టిపూడుకులు చేస్తున్నారన్నారు. ఆచంట నియోజకవర్గం పరిధిలో నక్కల కాలువను జిల్లా మంత్రి అండదండలతో ఏటిగట్లు పూడిక పనులతో నక్కల కాలువను సుమారు 5 ఎకరాల వరకు సుమారు 15 అడుగుల మేర లోతు గా తవ్వేయడంతో చుట్టుప్రక్కల ఉన్న ఆక్వా చెరువుల రైతాంగం తోపాటు, పశువులు కూడా ఆ ప్రాంతాల్లో దిగితే కనీసం జాడ కూడా కనిపించని పరిస్థితి నెలకొంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల ఆక్వా చెరువులకు రానున్న వర్షాకాలంలో నక్కల కాలువల్ల పెద్ద ఎత్తున ముంపు పొంచి ఉందని అన్నారు. ఇప్పటికే కాలువను యంత్రాల సహాయంతో తవ్వడం వల్ల నక్కల కాలువ గట్టు అండ అండగా జారి పోవడం ప్రారంభించిందని ఇక చినుకు పడితే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చున్నారు. రైతుల అవసరాల నిమిత్తం నక్కల కాలువ గొట్టుపై ట్రాక్టర్లు ఇతర వాహనాలు వెళ్లే మార్గం ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో భవిష్యత్తులో ఆచంట పోడూరు ఎలమంచిలి పాలకొల్లు మండలలో ఉన్న పంట పొలాలకు ముంపు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు పిల్లి ప్రసాద్, మూడే మోజెస్, పి మోహన్ రావు, ఎస్ వి ఎన్ శర్మ, తలుపురి బుల్లబ్బాయి, సిర్రా నరసింహమూర్తి, కొండేటి సత్యనారాయణ, తోటపల్లి సత్యనారాయణ, గెద్దాడ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇల్లు తొలగింపులో అధికారులు, ప్రజా ప్రతినిధులు చెప్పేవన్నీ అవాస్తవాలే

## పేదలపై అధికారులతీరు దుర్మార్గం అన్యాయం. బాధితులందరికీ అండగా నిలుస్తాం

## ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవరావు

## ఏ.ఎస్.ఆర్ నగర్ లో పర్యటించిన హైకోర్టు లాయర్ల బృందం





**పాలకోడేరు, వజ్రభారతి,ఏప్రిల్ 26, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** పేదల ఇల్లు తొలగింపులో అధికారులు, ప్రజా ప్రతినిధులు చెప్పేవన్నీ అవాస్తవాలేనని, పేద ప్రజలపై అధికారుల తీరు దుర్మార్గమని, బాధితులందరికీ అండగా నిలుస్తామని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. మాధవరావు భరోసాని ఇచ్చారు. శనివారం పాలకోడేరు మండల కేంద్రం ఏ.ఎస్.ఆర్ నగర్ లో ఇటీవల ఇళ్ల తొలగింపు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా పేపర్ లో, మీడియాలో వచ్చిన వార్తలు ఆధారంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైకోర్టు లాయర్ల బృందం ఏఎస్ఆర్ నగర్ లో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. మాధవరావు మాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలో సుమారు 700ఇళ్ళుపైనే కూల్చడం జరిగిందని తెలిసింది. అందులో భాగంగా పాలకోడేరు వైఎస్ఆర్ నగర్ లో అక్రమంగా ఇల్లు తొలగించిన ప్రాంతాన్ని పరిశీలించాలని వచ్చామన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న కాలువలకి మురికినీరు వెళుతుందని అధికారులు, ప్రభుత్వం చెబుతున్నదంతా ఆ వాస్తవం అన్నారు. ఇదే ప్రాంతానికి 20 ఏళ్ల క్రితం టిడిపి ఎమ్మెల్యే సీసీ రోడ్డు ఏర్పాటు చేశారన్నారు. ఆ రోడ్డును దాటే మురుగునీరు కాల్వలోకి రావాలని కానీ ఆ నీరు రాకుండా ప్రతి ఇంటికి సెప్టిక్ ట్యాంకు ఉన్నాదని తెలిపారు. నిజంగా మురికినీరు కలుషితమైతే ఆ నీటిని పరీక్ష కోసం ల్యాబ్ లకు పంపాలని సూచించారు. బాధితుల ఇళ్లకు వెనుక భాగాన ఉన్న భూస్వాములు ఎకరాల కొద్ది ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే అవి అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కేవలం భూస్వాములకు మేలు చేయడానికే పేదలపై దుర్మార్గం చేస్తున్నారని మండిపడ్డారు. కచ్చితంగా బాధితులకు అండగా మా లాయర్స్ బృందం నిలుస్తోందని చెప్పారు. బాధితులకు చట్టప్రకారం అనేక హక్కులు ఉన్నాయని వాటిని సాధించుకునే విధంగా బాధితుల పక్షాన నిలుస్తామన్నారు. బాధితులపై దుర్మార్గం చేసిన వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామన్నారు. పునరావాసం కల్పించకుండా హుటాహుటిన ఇల్లును కూల్చేయడం అన్యాయం అన్నారు. ఇక్కడ నివసిస్తున్న వారందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చి, వారు ఇల్లు కట్టుకున్న తర్వాతనే ఇక్కడ ఇల్లు తొలగించొచ్చు కదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ పేదలపై ఉద్దేశపూర్వకంగానే అధికారులు దుర్మార్గంగా, దౌర్జన్యంగా వ్యవహరించారన్నారు. బాధితులు అందరూ ఐక్యంగా పోరాడితే చట్టపరంగా వారికి అవసరమైన న్యాయ సహాయాన్ని అంతటిని మేము అందిస్తామన్నారు.

**పేదలపై దౌర్జన్యం చేసిన అధికారులను వదిలిపెట్టేది లేదు: ఐదు రాష్ట్ర గౌరవాధ్యక్షులు దిగుపాటి రాజగోపాల్**

పేదలపై దౌర్జన్యం చేసిన అధికారులను వదిలిపెట్టేది లేదని ఐలు రాష్ట్ర గౌరవాధ్యక్షులు, అడ్వకేట్ దిగుపాటి రాజగోపాల్ హెచ్చరించారు. ప్రభుత్వ భూముల్లో పేదలు ఇల్లు వేసుకుంటే పట్టాలు ఇవ్వాలని అనేక ప్రభుత్వాలు చెప్పాయన్నారు. ఇక్కడ నివసిస్తున్న పేదల ఇళ్ళ వెనుక ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్న భూస్వాములే మీరి ఇళ్ళముందు ఉన్న కొబ్బరి చెట్లను కూడా అనుభవించడం విడ్డూరంగా ఉందన్నారు. చట్టాలను



ఉల్లంఘించి పేదలపై దౌర్జన్యం చేసిన అధికారులను వదిలిపెట్టేది లేదన్నారు. కోర్టు పరిధిలో ఉన్నంతవరకు ఇక్కడ ఇల్లును తొలగించే ప్రయత్నాలు ఆపాలన్నారు. పేదలకు ఇల్లు కట్టించి, పట్టాలు ఇచ్చి అప్పుడు ఇక్కడ ఇళ్ళను కూల్చండి మేము కూడా సమర్థిస్తామన్నారు. అంతేగాని ప్రత్యామ్నాయం చూపకుండా ఎలా కూల్చుతారని నిలదీశారు. ఇళ్లల్లో ఉన్న గర్భిణీ స్త్రీలు, బాలింతలను బయటికి గెంటి ఇల్లులు కూల్చడం అమానుషమన్నారు. బాధితులందరికీ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ తరపున అండగా ఉంటామన్నారు.

అనంతరం ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి కామన మునిస్వామి మాట్లాడుతూ ఏఎస్ఆర్ నగర్ లో ప్రక్కనే ఉన్న ఆక్వా చెరువులే కాలుష్యానికి కారణమన్నారు. కొన్ని వర్గాల ప్రయోజనం కోసం పేద ప్రజల ఇల్లులు కూల్చడం అన్యాయం అన్నారు. కోర్టు పరిధిలో ఉన్న ఇళ్లను కూడా కూల్చివేయడం అన్యాయం అన్నారు. ఈ నియోజకవర్గం ఎమ్మెల్యే గతంలో అతని వ్యక్తిగత రక్షణ కోసం కోర్టుకు వెళ్ళిన ఘటనలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. పేద ప్రజలకు భారీగా నష్ట పోయారన్నారు. పేదలపై దౌర్జన్యం చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా సరే కోర్టులో దోషులు గాని నిలబడాల్సి వస్తుందన్నారు. కోర్టు తీర్పు అయ్యేంతవరకు ఇల్లు జోలికి రావద్దన్నారు. పేదలపై దాడులు చేయడం అమానుషమే. భౌతిక దాడులు చేసే హక్కు ఎవరిచ్చారు అన్నారు. వారందరికీ కోర్టు బోన్లో నుంచోపెడతామన్నారు.

ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, హైకోర్టు అడ్వకేట్ ఎడవల్లి రమేష్ మాట్లాడుతూ పేదల ఇళ్లకు ఎదురుగా ఉన్న అధికారులు కాలుష్యం అవుతోందని చెబుతున్న పంట కాలువలో నీటిని ప్రజలు 50ఏళుగా అన్నం వండుకుంటున్నారని తెలిపారు. ఇక్కడ పేదలకు లేని కాలుష్యం రాజకీయ నాయకులకు, అధికారులకు ఎక్కడ కనిపించింది అన్నారు. చట్టారీత్యా పునరావాసం కల్పించకుండా ఇల్లును ఎలా తొలగిస్తారు అన్నారు. చెమటోడ్చి కట్టుకున్న ఇళ్లను తొలగించడం వల్ల లక్షలాది రూపాయలు నష్టపోయారన్నారు. పేద ప్రజలకు రాజ్యాంగం కల్పించిన నివసించే హక్కును కాలరాయడమే అన్నారు. తక్షణం తొలగించిన చోటే ఇల్లు నిర్మించే వాళ్ళని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు లాయర్స్ సంపర శ్రీనివాసరావు, మదాలా సాయి తేజ, ఎన్. కోటబాబు, పీవీపీ లక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.



## బోడసకుర్రులో ఓవర్ హెడ్ ట్యాంక్ ను ప్రారంభించి ఎమ్మెల్యే ఆనందరావు....

**అల్లవరం,వజ్ర భారతి ఏప్రిల్26:** బోడసకుర్రు హౌసింగ్ కాలనీలో నూతనంగా 57.19 లక్షలు రూపాయలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ ను శనివారం అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు,గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి తో కలిసి ప్రారంభించారు.ప్రతి ఇంటింటికీ త్రాగు నీరు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఓవర్ హెడ్ ట్యాంక్ ల నిర్మాణం చేపట్టిందని,ఎమ్మెల్యే అన్నారు.పలువురు గ్రామంలోని సమస్యలను ఎమ్మెల్యే ఆనందరావు దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో అన్ని సమస్యలు పరిష్కారం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్యనారాయణ రాజు (సత్తిబాబు రాజు)బి సి కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు,టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు చింతా శ్రీను,మండల తెలుగు యువత అధ్యక్షులు ముత్యాల బాబీ,జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు రోళ్ల శ్రీను,అధికారి జయలక్ష్మి,బొర్రా ఈశ్వరరావు,జే ఈ స్వామి,అడపా వెంకటేశ్వరరావు,టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పచ్చిమల ఏడుకొండలు,రొక్కాల నాగేశ్వరరావు,ఓలేటి పరమేష్,చింతం శ్రీను,కార్యదర్శి ఆదిశంకరం,సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మే డే గోడ పత్రిక ఆవిష్కరణ




**వీరవాసరం, వజ్రభారతి ,ఏప్రిల్ 26 , పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** కార్మిక హక్కుల దీక్ష దినం మే డే గోడపత్రికను కొణితివాడ, నవుడూరులలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం ఆంజనేయులు, రైతు నాయకులు జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దీక్ష దినం మేడే సందర్భంగా వీరవాసరంలో ర్యాలీ సభ నిర్వహిస్తామని తెలియజేశారు. మే డే స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు సాంస్కృతిక వారోత్సవాల్ని నిర్వహించాలని సిఐటియు జిల్లా కమిటీ నిర్ణయించిందని అన్నారు. అనేక పోరాటాల ద్వారా తెచ్చుకున్న ఎనిమిది గంటల పనిని రక్షించుకోవాలని ఉపాధి కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ, గిట్టుబాటు ధరకు చట్టం వంటి సౌకర్యాల కోసం, కార్మిక కర్షకులు ఐక్యతగా ఉధృతమైన పోరాటాలు నిర్వహించాలని మేడే స్ఫూర్తిని నింపుతుందని అన్నారు. కార్మికులను ఉద్యోగులను రకరకాల పేర్లు పెట్టి విడదీసే విధానాలను ఎదుర్కోవాలని అన్నారు. ఉపాధి భద్రత, కనీస వేతనం, విద్యా, వైద్యం అందుబాటు లోకి తేకుండా అభివృద్ధిని గురించి మాట్లాడటం పాలకులకు అలవాటుగా మారిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బజారు జట్టు కార్మికుల సంఘం నాయకులు గిద్ద శ్రీనివాస్ కనకరాజు, కిలాడి సత్యనారాయణ, త్రిమూర్తులు సూర్యప్రభ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మిడివరం బర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన వడ్డీ నాగేశ్వరరావు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



కోనసీమ జిల్లా వజ్ర భారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు ఏప్రిల్ 26: ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం సివిల్ జడ్జెస్ కోర్టు ( జూనియర్ డివిజన్ )- కమ్ - జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది వడ్డీ నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ గా కోనమండ వెంకటేశ్వరరావు సెక్రటరీగా, మట్టపర్తి వెంకటేశ్వరరావు, ట్రెజరర్ గా తిల్లపూడి అర్జున్ రావు జాయింట్ సెక్రటరీగా మూడే వెంకట్రావు లైబ్రరియన్ గంటి శ్రీధర్ బాబు ఎన్నికయ్యారు. ఎలక్షన్ అఫీసర్ గా కాశి సింహాద్రి వర్మ,అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్గా రామాయణం మనేశ్వరరావు ఎన్నిక సజావుగా సాగేటట్టు చేశారు.నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన వడ్డి నాగేశ్వరావును పలువురు న్యాయవాదులు బీర ప్రసాద్,కాశి సిద్ధార్థ కుమార్,ధోనిపాటి ఆంజనేయులు,ఎం టీ ప్రసాద్, తిరుకోటి శాంతి సుధ,వల్లి బాబా, కేఎల్వి ప్రసాద్,కోన శ్రీను,అలీ హషన్,కాశి సింహాద్రి వర్మలు ముమ్మిడివరం మాల మహానాడు జేఏసీ నాయకులు దేవరపల్లి ఏడుకొండలు,కాట్రేనికోన మండలం మాల మహానాడు నాయకులు అయితాబత్తుల శ్రీనుబాబు,వడ్డి శ్యామ్ ప్రసాద్,భారత రిపబ్లిక్ అని పార్టీ జిల్లా కార్యదర్శి చీకురుమెల్లి శ్రీనివాస్,తదితరులు అభినందనలు తెలిపారు.

## అన్నవరం గ్రామంలో మురళిరాజు పర్యటన

### కొల్లు శివ కుమారిని పలకరించిన మురళిరాజు

### ప్రతి నిరుపేదకు అండగా నిలుస్తున్న మురళిరాజు



శంకవరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ ఎం రాజశేఖర్) ఏప్రిల్, 26:-శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో కొల్లు శివ కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు వారి పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసి కష్టాలలో ఉన్న ప్రతి నిరుపేదకు అండగా ఉంటామని భరోసా కల్పించిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత అండ్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దడాల సతీష్, సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు, వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్న బాబు ,తాటిపాక కృష్ణ,కొల్లు గణేష్,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు , అన్నవరం గ్రామం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు త్రాగునీటి సరఫరాలో మీకు నిర్లక్ష్యం ఎందుకు?

## పుట్టపర్తి మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి,వజ్ర భారతి ఏప్రిల్ 26:** ప్రజలకు త్రాగునీటి సరఫరా చేయడంలో, ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో తనకు అర్థం కావడం లేదని,ఎమ్మెల్యే పల్లె సింధురా రెడ్డి మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.పుట్టపర్తికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.వేసవిలో పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో నీటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత, మున్సిపల్ అధికారులపై ఉందని అన్నారు. మున్సిపల్ పరిధిలో 20 వార్డులు ఉంటే కనీసం ప్రజలకు అవసరమయ్యే త్రాగు కూడా అందించలేకపోవడం,పుట్టపర్తి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రభుత్వానికి బాగా చెడ్డపేరు వస్తోందని, మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.పెద్ద కమ్మవారిపల్లి నాగుల కట్ట,శిల్పారామం కాలనీ తదితర ప్రాంతాలలో,త్రాగునీటి సమస్య ఉన్నట్లు ప్రజల నుంచి తనకు ఫిర్యాదులు అందాయని, కనీసం మున్సిపల్ అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు. మీ నిర్లక్ష్యం పై మున్సిపల్ శాఖ మంత్రి ,ఆ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి,చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజల సొమ్ముతో వేతనాలు తీసుకుంటున్నామని, కనీసం భాధ్యతతో ప్రజల కోసం పనిచేయాల్సి ఉందని తెలిపారు. పుట్టపర్తిలో ఎక్కడా త్రాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని సూచించారు. త్రాగునీటి కోసం కొన్ని మోటర్లు ఆదనంగా ఏర్పాటు చేసుకోవాలని,ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. శిల్పారామం కాలనీలో కొత్త బోరు వేసి 3 మాసాలు కావస్తున్నా బోరు మోటారు, పైపులు విద్యుత్ సరఫరా ఇవ్వకపోవడంతో, నిరుపయోగంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే ఫోన్ ద్వారా సమస్యను వారి దృష్టికి తీసుకువచ్చారు. త్వరగా విద్యుత్ కనెక్షన్ ఇస్తే మున్సిపల్ అధికారులు కొత్త మోటర్ ఏర్పాటు చేసి,ప్రజలకు నీటిని సరఫరా చేస్తారని తెలిపారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారం అందిస్తే,తక్షణం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పుట్టపర్తి ప్రధాన నగర వీధులతో పాటు కాలనీలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ అధికారులకు సూచించారు. అలాగే పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యంగా ఉండకుండా,పుట్టపర్తిని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాదకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్య ధోరణితోనే,పుట్టపర్తి మున్సిపాలిటీ పై నిత్యం ఏదో రూపకంగా ఫిర్యాదులు వస్తున్నాయని, స్థానిక కూటమి పార్టీల నాయకులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఇలాగైతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులకు తీవ్రంగా మందలించారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ లు గంగన్న ,బెస్త చలపతి,పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, రామారావు,సోమ కోటి ఆదినారాయణ,అంబులెన్స్ రమేష్,కృష్ణ ప్రసాద్,శుభా చంద్ర, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ తో తమిళనాడు రాజకీయ నాయకుడు కె.ఎస్. రాధాకృష్ణన్ భేటీ







అమరావతి ఏప్రిల్ 26 (వజ్రభారతి తెలుగు దినపత్రిక) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని తమిళనాడుకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, రచయిత, పర్యావరణ పోరాట నాయకుడు కె.ఎస్.రాధాకృష్ణన్ మర్యాదపూర్వకంగా శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వర్తమాన తమిళనాడు రాజకీయాలు, భాష సంస్కృతి, పర్యావరణ పరిరక్షణ సంబంధిత అంశాలు చర్చకు వచ్చాయి. పర్యావరణపరమైన విషయాల్లో, రైతాంగ పోరాటం, కన్నగి ఆలయం విషయమై కేరళ ప్రభుత్వంతో సాగిన న్యాయ పోరాటంలో తన పాత్రను రాధాకృష్ణన్ తెలియచేశారు. పశ్చిమ కనుమలలో పర్యావరణ పరిరక్షణకి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో చేసిన పోరాటాన్ని వివరించారు. ఈ సందర్భంగా రాజకీయంగా తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత కరుణానిధి, నెడుమారన్, ఈవీకే సంపత్ లాంటి నాయకులతో ఉన్న అనుబంధాన్ని ఆయన ప్రస్తావించారు. పవన్ కళ్యాణ్ ని సత్కరించి 'కరుంగాలి కంబు'ను బహూకరించారు. కరుంగాలి కంబుకి ఇరువైపులా పవిత్రమైన పంచలోహాలతో కూడిన క్యాప్స్ ఉంటాయని రాధాకృష్ణన్ వివరించారు.

# ఉపాధి హామీలో వేతన బకాయిలు కూలీలకు తక్షణం చెల్లించాలి ...

## వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు డిమాండ్...



అమలాపురం,అల్లవరం వజ్ర భారతి,ఏప్రిల్ 26:ఉపాధి హామీలో వేతన బకాయిలు కూలీలకు తక్షణం చెల్లించాలి. వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఉపాది హామీ పర్యటనలో భాగంగా శనివారం అల్లవరం మండలం కోడూరుపాడు గ్రామంలో ఉపాది కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించిందని,ఇక నుండి కూలీలు రెండుపూటలు పని చేయాలని,వేసవి వేతనం (సమ్మర్ అలవెన్స్) రద్దు చేస్తున్నట్లు ప్రకటించిందని,కూలీలు పని కోరుకోపోతే ఆ పని దినాలు రద్దు చేస్తామని చెబుతుందని,ప్రతివారం కొలతలు తీసేటప్పుడు టెక్నికల్ అసిస్టెంట్తో ధృవీకరణ పత్రం తీసుకోవాలని కొత్త కొత్త నిబంధనలు పెట్టిందని,ఈ పనులు ఒత్తిడితో కూలీలే మాకొద్దు బాబోయి అనేలా కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన కుట్రకు పాల్పడిందని వాపోయారు.అనేక ఏళ్ళగా పోరాడి సాధించుకున్న చట్టం ఇది,ఎవరో మనకు పెట్టిన బిక్ష కాదు,ఇది మన హక్కు కనుక ఈ చట్టాన్ని కాపాడుకోవాలని వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఉపాధిహామీ పనులు చేస్తే కొలతల ప్రకారం వేతనాలు ఇస్తారు తప్ప రోజు కూలీ కాదనేది మనందరికి తెలుసు.ఎంత పని చేస్తే అంత కూలి,అయినా ఇప్పటికీ కొన్నిచోట్ల రూ. 160-170/-లు మాత్రమే కూలి వచ్చే గ్రామాలు ఉన్నాయని 200 రోజులు పనులు 600 రూపాయలు వేతనం వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఏప్రిల్ నుండి జూన్ వరకు ఎండా కాలంలో నేల గట్టిగా ఉంటుంది కనుక గునపం,గడ్డపార దిగదు కానీ ఇప్పటి నుండి సమ్మర్ అలవెన్స్ రద్దు చేస్తున్నామని జి.వో ఇచ్చారు,ఇది అన్యాయమని సంబరాలు వెనక పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ప్రమాద భీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలిపట్టణాల్లో ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.ఉపాధి మేట్లకు రూ.5/- పారితోషికం అమలు చేయాలి.సెల్ఫోన మంజూరు చేయాలి, పనికోసం దరఖాస్తు చేసుకున్నవారికి పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలి. వారం వారం ఫే సిప్లు ఇవ్వాలి,మంచినీరు ప్రభుత్వ సరఫరా చేయాలి మెడికల్ కిట్లు పని ప్రదేశాల్లో ఉంచాలి,టెంట్లు పని ప్రదేశంలో వేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు పి శివ విజయలక్ష్మి,లక్ష్మి కాంతం, లక్ష్మి,అల్లవరం మండల కార్యదర్శి పాలమూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

జైపూర్, వజ్రభారతి, ప్రతినిధి.( మంచిర్యాల జిల్లా ఇన్చార్జ్ గోళ్ళ తిరుపతి ) ఏప్రిల్ 26: జైపూర్ మండల పరిధిలోని నేషనల్ గ్రీన్ ఫీల్డ్ 163 హైవే హియరింగ్ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను భూ నిర్వాసిత రైతులు శనివారం కలిశారు.అదే క్రమంలో వివిధ అంశాలపై వినతి కోరారు.కలెక్టర్ కుమార్ దీపక్ సానుకూలంగా స్పందించారని రైతుల పేర్కొన్నారు.ఈ సందర్భంగా భూ నిర్వాసిత రైతులు మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.సుందిళ్ల బ్యారేజ్ రోడ్డు సమీపంలోని కిష్టాపూర్ బంకు దగ్గర ఎగ్జిట్ ఏర్పాటుకు ప్రాతినిధ్యం వహించాలని కోరినట్లు తెలిపారు.దేశ అభివృద్ధిలో బాగామవడానికి,జీవనాధారమైన భూములను సైతం హైవే రోడ్డుకు ఇచ్చినట్లు తెలిపారు.మాకు ఉన్న ఉపాధి కోల్పోయమని గ్రహించి, రోడ్డు ఏర్పాటు పనుల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినామన్నారు.రైతు కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వకుండా వేరే ప్రాంతాల నుండి వచ్చిన వారికి అవకాశాలు కల్పిస్తే ,కచ్చితంగా కాంట్రాక్టు పనులు అడ్డుకుంటామని తెలిపారు.కీష్టపూర్ దగ్గర ఎగ్జిట్ ఏర్పాటు చేయడం వలన మంచిర్యాల ,పెద్దపెల్లి జిల్లాల సరిహద్దులను కలిపే రహదారి సౌకర్యం మరింత మెరుగవుతుందన్నారు.ప్రజలకు వాణిజ్య పరమైన అవసరాలకు వీలుగా ఉంటుందని వివరించారు.

# ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




**ఏలేశ్వరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజవర్గం ఇంచార్జ్ ఎం రాజశేఖర్) ఏప్రిల్, 26:-** స్థానిక బాలాజీ చౌక్ సెంటర్లో ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో డొక్కా సీతమ్మ సేవా సమితి,వివేకానంద సేవా సమితి, ఎల్ఐసి ఏజెంట్లు అసోసియేషన్, ఆర్యవైశ్య ప్లాటినం కపుల్స్,పెన్షనర్స్ అసోసియేషన్,ముస్లిం సోదరులు,పట్టణ ప్రజలతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ చేసి,మానవహారం నిర్వహించారు.అనంతరం ఉగ్రవాదుల దుష్ట చర్యల వల్ల మరణించిన భారతీయులకు ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు సకిరెడ్డి విజయబాబు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో పహాల్గామా ప్రాంతంలో పర్యాటకానికి వెళ్లిన భారతీయ పర్యాటకులను ఉగ్రవాదులు దుష్ట చర్యలకు పాల్పడి వారి ప్రాణాలు తీయడం చాలా బాధాకరమని, మన దేశం కోసం అందరూ కలిసి పయనించాలని ఒకే నినాదంతో దేశం తరపున భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏ నిర్ణయం తీసుకున్న భారతీయులందరూ కట్టుబడి ఉండాలని,ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా భారత ప్రభుత్వం చూడాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తండ్రికి తగ్గ బిడ్డలుగా ఎదగాలి ..

## పెనుగొండ సిఐ రాయుడు విజయకుమార్



**పెనుగొండ, వజ్రభారతి, ఏప్రిల్ 26, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** భవిష్యత్తులో మరిన్ని విజయాలు పొంది ఉన్నత చదువులు చదువుకొని తండ్రికి తగ్గ బిడ్డలుగా ఎదగాలని పెనుగొండ సీఐ రాయుడు విజయ్ కుమార్ అన్నారు. ఇటీవల పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులై పెనుగొండ పోలీసు సర్కిల్ లో గల పోలీసు సిబ్బంది యొక్క పిల్లలు చెల్లబోయిన ప్రణీత తండ్రి ప్రభాకరరావు హెచ్ జి-604, పెనుమంట్ర పోలీసు స్టేషన్ అను ఆమె 589/600 మార్కులు సాధించారు . అదే విధంగా పెనుగొండ ఏఆర్ పిసి - 854 చుక్కా నరేద్ర కుమారుడు పవన్ వెంకట మణికిరణ్ కు 563/600 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా నరసాపురం డిఎస్పీ డాక్టర్. జి. శ్రీవేద అధ్వర్యంలో పెనుగొండ సిఐ రాయుడు విజయకుమార్ , పెనుగొండ ఎస్ఐ కె.గంగాధరరావు , పెనుమంట్ర ఎస్ఐ కె. స్వామి , ఆచంట ఎస్ఐ . కెవి రమణ వారిని శాలువాతో సత్కరించి అబినందించి మెమొంటోలు అందించినారు

# వేడంగిలో నేటి నుండి గోగులమ్మ అమ్మవారి జాతర

## వీధులన్నీ విద్యుత్ తొరణాలతో ముస్తాబు. గ్రామానికి తరలివస్తున్న గ్రామాంతరవాసులు, బంధువులు.



పోడూరు .ఏప్రిల్ 26. వజ్రభారతి ప్రతినిధి (కొట్టి రామం.) పోడూరు మండలం వేడంగి గ్రామంలో నాలుగు రోజులు పాటు జరగనున్న గ్రామ దేవత గోగులమ్మ అమ్మవారి జాతర అమ్మవారి జాతర ఈ నెల 27 సోమవారం నుండి ప్రారంబం కానుంది. జాతర నిర్వహణకు గోగులమ్మ అమ్మవారి ప్రతిరూపాలైన గరగలను వేడంగి గ్రామ శివారులో ఉన్న గోగులమ్మ అమ్మవారి ప్రధాన ఆలయం నుండి గ్రామం మధ్యలో ఏర్పాటు చేసిన పూరి గుడికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు 15 రోజుల క్రితం తీసుకువచ్చారు. పూరి గుడి వద్ద భక్తులు అమ్మవారికి నిత్యం దూప దీప నైవేద్యాలు సమర్పిస్తున్నారు. ఈనెల 27న అమ్మవారికి కాలువ వద్ద గ్రామ సేవ, 28న గ్రామంలో గ్రామ సేవ జరుగుతుంది, 29 తేదీన రాత్రి గరగల నృత్య ప్రదర్శన వివిధ కళా రూపాల ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలు, జానపద కళారూపాలతో తెల్లవారుజాము వరకు జాతర జరుగుతుంది. 30న సాయంకాలం అమ్మవారికి పూరి గుడి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నైవేద్యాలు సమర్పించిన అనంతరం అమ్మవారిని ప్రధాన ఆలయానికి సాగనంపుతారు. అనంతరం ఆలయం వద్ద భక్తులు అమ్మవారి దర్శన కార్యక్రమాలు జరుగుతాయి. ఈ సందర్భంగా ఆలయం వద్ద పెద్ద ఎత్తున తీర్థం జరుగుతుంది. జాతర సందర్భంగా గోగులమ్మ అమ్మవారి ప్రధానాలయాన్ని రంగులతో తీర్చిదిద్దారు. ఆలయ పరిసర ప్రాంతాలను, ప్రధాన వీధులనూ విద్యుత్ తొరణాలతో ముస్తాబు చేశారు. ఎంతో వైభవంగా జరుపనున్న ఈ జాతరకు గ్రామానికి చెందిన ఆడపడుచులు, హైదరాబాద్, తదితర ప్రాంతాలలో ఉంటున్న గ్రామ వాసులు తరలి వస్తున్నారు. జాతరకు ప్రతి ఇల్లు ఆడపడుచులు,బంధువులు, కొత్త అల్లుళ్ళు కొత్త కోడళ్ళతో కలకలాడుతుంది. అమ్మవారి జాతర నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బొలిశెట్టి విశ్వేశ్వరరావు కోట రామారావులు తెలిపారు.

# జిల్లాలో 1 వేయి 493 మంది రైతుల ఖాతాలలో 35 లక్షల రూపాయలు జమ

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



మంచిర్యాల, వజ్రభారతి, ( మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ గోళ్ళ తిరుపతి ) ఏప్రిల్ 26: ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఇప్పటి వరకు 1 వేయి 493 మంది రైతుల వద్ద నుండి 12 వేల 74 మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 35 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ప్రైవేట్ ప్లే స్కూల్ లకు దీటుగా అంగన్వాడి కేంద్రాలు








చెన్నూరు,వజ్రభారతి,ప్రతినిధి (మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ గోళ్ళ తిరుపతి) ఏప్రిల్ 26: మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని అంగన్వాడి కేంద్రాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. పేద పిల్లల చూసుకుంటూ అక్షరాభ్యాసానికి పరిమితమైన అంగన్వాడి కేంద్రాల్లో వార్షిక దినోత్సవాలను జరుపుకుంటూ పిల్లలను ఉత్సాహపరుస్తున్నారు. గంగారం గ్రామం మూడవ అంగన్వాడి కేంద్రంచెన్నూరు ప్రాజెక్టు కిష్టంపేట సెక్టార్ లోని గంగారం మూడవ అంగన్వాడి సెంటర్ లో వార్షికోత్సవం, ఈ.సీ.సీ.ఈ డే, వై.హె.చ్.ఎన్.డి నిర్వహించడం జరిగింది. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, మహిళలు హాజరైనారు. అంగన్వాడీ టీచర్ జి మల్లమ్మ మాట్లాడుతూ ప్రైవేట్ సంస్థలకు ఏమాత్రం తీసుకోకుండా అంగన్వాడి సెంటర్ లో నిర్వహిస్తున్నామని వారికి తరగతుల వారిగా ఇంగ్లీష్ మీడియం లాగే అంగన్వాడీలో కూడా ఎల్కేజీ ,యూకేజీ తరగతులు నిర్వహిస్తున్నామని అలాగే పోషకాహారంతో కూడిన భోజనం పెట్టడం జరుగుతుందని, పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటపాటలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు.అనంతరం పరిశీలనాభివృద్ధి కార్డులో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జి. గాయత్రి, ఆశా వర్కర్ డి. అరుణ అంగన్వాడి హెల్పర్ కే.మాలతి పాల్గొన్నారు. తుర్కపల్లి అంగన్వాడి సెంటర్ లో చెన్నూరు మండలం కిష్టంపేట సెక్టర్ లోని తుర్కపల్లి అంగన్వాడి సెంటర్ లో వార్షికోత్సవం ఈ.సి.సి డే నిర్వహించినారు. అనంతరం పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో అంగన్వాడీ టీచర్ జె.పద్మ పరిశీలినా అభివృద్ధి కార్డులు అందజేయడం జరిగింది. కమ్మరపల్లి అంగన్వాడి సెంటర్లో చెన్నూరు ప్రాజెక్టులోనికిష్టంపేట సెక్టర్ లోని కమ్మరపల్లి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ఈ.సీ.సీ.ఈ డే, వార్షికోత్సవంలో అంగన్వాడి టీచర్ పి. మల్లేశ్వరి మాట్లాడుతూ పై తరగతులు చదవడానికి అంగన్వాడి కేంద్రాల్లో పునాది గట్టిగా ఉండాలని తెలియజేసినారు. ఆటపాటలు అనంతరం పిల్లలకి పరిశీలినా అభివృద్ధి కార్డును అందజేయడం జరిగింది.

**కాచన్ పల్లి, మల్లెగూడెం అంగన్వాడీలో వార్షికోత్సవాలు**

చెన్నూర్ ప్రాజెక్టులోని, కిష్టంపేట సెక్టర్ లోని, కాచన్పల్లి, మల్లెగూడెం అంగన్వాడి సెంటర్ల నందు వార్షికోత్సవ( ఈ.సీ.సీ.ఇ డే, వి.హెచ్.ఎన్.డి) వేడుకలు నిర్వహించడమైనది. ముఖ్య అతిథులుగా ఏఎన్ఎం శంకరమ్మ ఆశ లావణ్య హాజరైనారు. అంగన్వాడి టీచర్ పి రమాదేవి మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి 6 సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడి సెంటర్ కు పంపించాలని మానసిక అభివృద్ధి శారీరక అభివృద్ధితో పాటు పిల్లలకు గుడ్లు,పప్పు, ఆకు కూరలతో ఒకపూట భోజనం అందిస్తూ ఆటపాట మాట సంభాషణ ద్వారా కొత్త సిలబస్ ప్రకారం పూర్వ ప్రాథమిక విద్య అందించడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి టీచర్ బి నీరజ మాట్లాడుతూ%% ప్రైవేట్ స్కూల్తో సమానంగా ఇప్పుడు అంగన్వాడి సెంటర్లో కూడా విద్య నేర్పిస్తున్నామని అంతేగాక వారికోసం కార్నర్స్ ఏర్పాటుచేసి మానసిక ఉల్లాసం కలిగిస్తూ వారికి అనువైన రీతిలో నైపుణ్యాలను తెలియజేస్తున్నామని తెలియజేశారు. అనంతరం పరిశీలనాభివృద్ధి కార్డులు అందజేశారు ఈ కార్యక్రమంలో హెల్పర్ బి. దుర్గమ్మ ఐకెపి మహిళలు, ఆరోగ్య లక్ష్మి కమిటీ సభ్యులు, గర్భిణీలు బాలింతలు పిల్లలు ప్రజలు మొదలైన వారు పాల్గొన్నారు.







## గిన్నిస్ ధ్రువ పత్రం అందుకున్న దొంతుకూరు మహిళ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వజ్ర భారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు ఏప్రిల్ 26: ముమ్మిడివరం నియోజకవర్గం కీబోర్డ్ ప్రదర్శనలో కాట్రేనికోన మండలంలోని దొంతికూరుకు చెందిన ఓ మహిళ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుంచి ధ్రువపత్రం అందుకున్నారు విజయవాడలో హాలేల్ సంగీత పాఠశాల ఆధ్వర్యంలో గత ఏడాది ఆన్లైన్ వేదికగా నిర్వహించిన ప్రపంచ స్థాయి కీబోర్డు సంగీత ప్రదర్శనలో దొంతి కుర్రు కు చెందిన సంసాని దివ్య స్వరూప పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో ప్రపంచవ్యాప్తంగా 18 దేశాలకు చెందిన 1046 మంది పాల్గొని కీబోర్డ్ లో తమ ప్రతిభ ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ రికార్డులో చోటు దక్కడంతో పాల్గొన్న భాగస్వాములు అందరికీ గిన్నిస్ ధ్రువపత్రాలు వచ్చాయి. విజయవాడలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో హాలేలు సంగీత పాఠశాల ప్రతినిధులు దివ్య స్వరూప కు గిన్నిస్ బుక్ సర్టిఫికెట్ను అందించారు. మండలం తరపున గిన్నిస్ రికార్డు లో భాగస్వామ్యులై సర్టిఫికెట్ పొందిన ఆమెను పలువురు అభినందించారు

## పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన యుటిఎఫ్ కాట్రేనికోన మండలం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వజ్రభారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు ఏప్రిల్ 26: యుటిఎఫ్ కాట్రేనికోన మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్ .ఎస్. సి -25 పరీక్షా ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచి అత్యుత్తమ మార్కులు సాధించిన పలు పాఠశాలల విద్యార్థులు కాట్రేనికోన మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన జడ్.పి.హెచ్.ఎస్ కందికుప్ప హై స్కూల్ నుండి చి. బడుగు శ్రీ రక్షిత (582/600) ను, జెడ్ పి హెచ్. ఎస్. గచ్చకాయల పోర హైస్కూల్ నుండి చి. కలాడి మైథిలి(576/600)ను , జెడ్ పి హెచ్ ఎస్. ఫ్లస్ కాట్రేనికోన నుండి చి. గుబ్బల రేవతి (573/600) వారిని ఇంటి వద్ద కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేయడమైనది.. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులను, తీర్చిదిద్దిన పాఠశాల ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందించడంతో పాటు విద్యార్థులను వారి తల్లిదండ్రులకు చిరు సత్కారం గావించడం అయినది. అదేవిధంగా విద్యార్థులు ఇదే స్ఫూర్తితో మంచి క్రమశిక్షణతో ఉన్నతమైన చదువులు చదివి భవిష్యత్తులో మరిన్ని విజయాలనందుకోవాలని తద్వారా మంచి అభివృద్ధిలోకి రావాలని మండల శాఖ కార్యకర్తలు, ఉపాధ్యాయులు అందరూ ఆకాంక్షిస్తూ హృదయపూర్వకంగా ఆశీర్వదించి అభినందించడమైనది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కాట్రేనికోన మండల శాఖ అధ్యక్షులు ఎమ్ .కె . పేరి శెట్టి, ప్రధాన కార్యదర్శి ఎం.డి. అబ్దుల్ సత్తార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.గోపాలకృష్ణ,అసోసియేట్ అధ్యక్షులు పి. ఏడుకొండలు, కోశాధికారి బి. ఎస్. ఎన్ . మూర్తి, కె .రేవతి ప్రసాద్,జి. పెద్దిరాజు, వి యు.ఎస్. సాగర్, ఎస్. కె.మస్తాన్ బాబా, పి. జగన్ సి హెచ్. రాంబాబు, బి. సతీష్, బి.బి.. అనంతలక్ష్మి, పి .రమేష్,వి. శ్రీనివాసరావు, బి. సత్యానంద రాజు, వి. వీరభద్రరావు, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## ప్రపంచ పశు వైద్య దినోత్సవం

జీలుగుమిల్లి( వజ్ర భారతి) ఏప్రిల్ 26: ప్రాంతీయ పశు వైద్య శాల, జీలుగుమిల్లి లో ప్రపంచ పశు వైద్య దినోత్సవం ఘనం గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డా.సాయి బుచ్చా రావు మాట్లాడుతూ పశు వైద్యుని యొక్క పాత్ర వన్ హెల్త్ లో కీలకమైన ది అని ఆహారం గా ఉపయోగ పడే పశువులకు వైద్యం చెయ్యడం కత్తి మీద సాము లాంటిది. మందులు యొక్క అవశేషములు పాల లో గాని, గుడ్ల లో కానీ మాంసం లో కాని ఉండ కూడదు పశు వైద్యుడు పశు ఆరోగ్య సంరక్షణ కాకుండా ప్రత్యక్షం గా కానీ, పరోక్షం గా కానీ ప్రజారోగ్యం, పర్యావరణ పరి రక్షణ లోనూ కీలక పాత్ర వహిస్తున్నాడు . ఈ సంవత్సరం ప్రపంచ పశు వైద్యుల నినాదం పశు ఆరోగ్యం కోసం అందరి తో టీమ్ గా పని చెయ్యాలి. ప్రాంతీయ పశు వైద్య శాల పరిధి లోని బాగా పని చేసిన సిబ్బంది కి ప్రశంస జ్ఞాపికలు అందజేశారు. ఇండియన్ ఇమ్యూనోలాజికల్స్ హైదరాబాద్ వాళ్ళు సిబ్బంది కి యాంటీ రాబీస్ టీకాలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సహాయం తో చేశారు. ప్రసాద్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.విద్యారాణి, వి ఏ ఎస్, ఏవివి సత్యనారాయణ వి.ఎల్ .వో, అమ్ములు జె బి ఓ, అత్తుతారావు ఎల్ ఎస్ ఏ, ఎన్. రాజు ఎల్ ఎస్ ఏ, భవాని ఎల్ ఎస్ ఏ , ఏ హెచ్ ఏలు హాజరయ్యారు.

## బిపిసిఎల్, హెచ్ పిసిఎల్, ఐఓసీఎల్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశమై ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం గ్యాస్ కనెక్షన్ లపై సమీక్ష



**భీమవరం, వజ్రభారతి ,ఏప్రిల్ 26, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి:** ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఎల్ పి జి గ్యాస్ కనెక్షన్ పొంది వినియోగించని లబ్ధిదారుల సమాచారాన్ని సేకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.కుమార్ రెడ్డి జిల్లా పౌర సరఫరాల అధికారి, బిపిసిఎల్, హెచ్ పిసిఎల్, ఐఓసీఎల్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశమై ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం గ్యాస్ కనెక్షన్ లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉజ్వల 2.0 పథకం కింద గ్యాస్ కనెక్షన్ పొంది నాటి నుండి రెండు సంవత్సరాలుగా రీఫిల్ తీసుకోని లబ్ధిదారుల జాబితాను గ్రామాల వారీగా సిద్ధం చేస్తాయాలన్నారు. జాబితాలో లబ్ధిదారుడి పేరు, కనెక్షన్ తేదీ, ఎల్పిజి ఐడి, చిరునామా %c% మొబైల్ నంబర్ వంటి వివరాలతో సరిచూడాలన్నారు. ఇప్పటికే గుర్తించిన గ్యాస్ రీఫిల్ తీసుకొని 100 మంది లబ్ధిదారులు ఉన్నారా, లేరా సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. తొలుత లబ్ధిదారులకు మొదటి నోటీసు జారీ చేసిన 15 రోజులలోపు వారికి సంబంధించిన గ్యాస్ పంపిణీదారుల కంపెనీకి వెళ్ళి, వారి ఈకేవైసీ ఫార్మాలిటీలు, బయోమెట్రిక్ ను మళ్ళీ పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు తెలపాలన్నారు. అనంతరం ఈకేవైసీ పూర్తి చేసుకోని లబ్ధిదారుల జాబితాను స్థానిక పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించి, ఆ తేదీ నుండి తదుపరి 7 రోజుల్లో ఈకేవైసీ పూర్తి చేసుకోవడానికి ఒక చివరి అవకాశాన్ని ఇచ్చే తుది నోటీసు జారీచేయాలన్నారు. ఈ వ్యవధిలోపు ఎటువంటి ప్రతిస్పందన రాకపోతే, వినియోగదారుల డేటాలో నకిలీ, మరణించిన లబ్ధిదారుల కనెక్షన్లను శాశ్వతంగా నిలిపివేయడానికి, పీఎంయువై కనెక్షన్ రద్దు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎన్.సరోజ, హెచ్ పి సి ఎల్ సీనియర్ మేనేజర్ టి.సి వెంకటేశ్వర్లు, ఐఓసిఎల్ మేనేజరు ఎం.వి రామప్రసాద్, బిపిసిఎల్ సేల్స్ మేనేజర్ చాంద్ మండల్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం గ్రామంలో మురళిరాజు పర్యటన



అన్నవరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజవర్గం ఇంచార్జ్ ఎం రాజశేఖర్) ఏప్రిల్, 26: శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో చవితేంద్ర ప్రారంభించిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత అండ్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దడాల సతీష్, సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు, వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్న బాబు,తాటిపాక కృష్ణ,కొల్లు గణేష్, బీర్ల ప్రసాద్,ఈగల రాఘవ,మేరపల బాబూరావు,రాయుడు రాజు,గుల్ల ఆనంద్,పలివెల కొండలరావు, గంపల సత్తిబాబు,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు, అన్నవరం గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో మరణించిన యువకుడు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు



నిడదవోలు, వజ్ర భారతి ప్రతినిధి, ఏప్రియల్ 26: తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తాడిమళ్ల గ్రామంలో ఇటీవల కొబ్బరి కాయలు దింపు కార్మికుడు కొబ్బరి చెట్టుపై కాయలు తీస్తుండగా విద్యుత్ వైర్ తగిలి అక్కడికక్కడే మరణించిన కోలా ధనరాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు. చేతికి వచ్చిన కొడుకును కోల్పోయి దుఃఖంలో ఉన్న కుటుంబాన్నీ పరామర్శించి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయనతో పాటు మండల అధ్యక్షులు వెలగన సూర్యారావు, క్లస్టర్ ఇంచార్జ్ కోరశిఖ చంద్రమౌళి, గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీరాపురం- వెంకటాపురం చెరువులలో సైబీరియా (ఎర్ర మూతి కొంగలను) నివాస ప్రదేశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

చిలమత్తూరు,వజ్ర భారతి ఏప్రిల్ 26:- శ్రీ సత్యసాయి జిల్లాలోని వీరాపురాన్ని, మంచి పర్యటక కేంద్రంగా అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు అమలు చేయాలని, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు.శనివారం చిలమత్తూరు మండలంలోని వీరాపురం- వెంకటాపురం చెరువులలో సైబీరియా (ఎర్ర మూతి కొంగలను) నివాస ప్రదేశాలలో,జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,వేల కిలోమీటర్ల దూరంలోని సైబీరియా ప్రాంతం నుంచి వచ్చి,వీరాపురం మరియు వెంకటాపురం గ్రామాలలో జనవరి నుంచి ఆగస్టు నెల వరకు, ఆవాసాన్ని ఏర్పరచుకొని పిల్లలను పొదిగి తిరిగి వెళ్లే ఎర్ర కాళ్ళ కొంగలు లేదా,పెయింటెడ్ స్టార్క్స్ పక్షులకు తగిన సంరక్షణ చర్యలు చేపట్టాలని, జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ గ్రామాలలో ఈ పక్షుల కేంద్రంగా పర్యాటక అభివృద్ధికి తగిన ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఎర్ర కాళ్ళ కొంగలకు తగిన ఆవాసాన్ని ఏర్పాటు చేయడంలో భాగంగా,మొక్కల పెంపకాన్ని చేపట్టడంతో పాటు



వీరాపురం/ వెంకటాపురం చెరువులలో, నీటిని నిల్వ పెంచే చర్యలు, పూడికతీత తదితర పనులను చేపట్టాలని అలాగే పర్యాటకులకు వసతి సదుపాయాలను, పక్షులను చూడడానికి వాచ్ టవర్లను కూడా ఏర్పాటు చేయాలని, పెయింటెడ్ స్టార్క్స్ పక్షులను సంరక్షించడంలో భాగంగా,వీరాపురం/ వెంకటాపురం చెరువును చిత్తడి నేలగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ అటవీ క్షేత్రాధికారి శ్రీ ఈ . జె.శ్రీనివాసులు రెడ్డి,చిలమత్తూరు మండల తాసిల్దార్,వీరాపురం సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళ ప్రాణాలు కాపాడిన కర్నూలు వైద్యశాల

## ఛాతిలో నాలుగు కేజీల కణితికి ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలు లో అరుదైన ఆపరేషన్

### డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి.. గుండె మరియు ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణులు

కర్నూలు ఏప్రిల్ 26 (వజ్రభారతి తెలుగు దినపత్రిక ప్రతినిధి): కర్నూలు సర్వజని వైద్య శాల లో అరుదైన ఆపరేషన్ చేసినట్లు డాక్టర్ చింత ప్రభాకర్ రెడ్డి గుండె మరియు ఊపిరితిత్తుల శాస్త్ర చికిత్స నిపుణులు తెలిపారు. ఈ అరుదైన చికిత్స గురించి డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి తెలుపుతూ తెలుపుతూ దాసరి బేబీ అనే ఓ 40 సంవత్సరాల మహిళ జొన్నగిరి డోన్ మండలం నివాసం.. ప్రస్తుతం చైతన్య కాలేజీలో స్వీపర్గా పనిచేస్తుంది.. ఆమె భర్త లేదు.. కష్టపడి బతుకుతున్న ఆమెకు అకస్మాత్తుగా ఓ కష్టం వచ్చింది విపరీతమైన దగ్గు.. ఊపిరి ఆడేది కాదు.. ఆమె ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలుకు గుండె ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స విభాగానికి రెఫర్ చేసారు...ఆమెను పరీక్షలు చేయగా ఆమె ఛాతిలో పెద్ద గడ్డ ఉన్నట్లు గుర్తించాం.. అది ఎంత పెద్దగా ఉంది అంటే ఎడమవైపు ఛాతినంతా ఆక్రమించి గుండెను కూడా కుడివైపుకు తోసేసింది.. రక్తనాళాలను వాయునాళాన్ని కూడా గట్టిగా ఒత్తేస్తుంది దాని వలన ఆమెకు సమస్యలు వచ్చాయి..ఈమెకు ఎక్రే, సిటీ స్కాను, ఎమ్మారై లాంటి పరీక్షలు చేసి జాగ్రత్తగా ఆపరేషన్ చేయాలి అని నిర్ణయించాము.. కానీ అంత పెద్ద గడ్డను ఎలా తీయగలమో ఏమైనా సమస్య వస్తుందా అని కొంచెం ముందు వెనక ఆలోచించి పేషంట్ కు ధైర్యం చెప్పి ఆపరేషన్ చేయడానికి పూనుకున్నాము.. ఎందుకంటే ఇది చాలా ఖరీదైన ఆపరేషన్ మరియు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లేకి



ఈమె స్తోమత సరిపోదు.. ఇది ఎన్టీఆర్ వైద్య సేవలో కూడా కొంత డబ్బుతో చేయవచ్చు..22/4/25 న ఈమెకు ఈ క్లిష్టమైన ఆపరేషన్ చేసి గడ్డను పూర్తిగా తొలగించడం జరిగింది. పేషెంట్ కొంచెం రికవరీ కష్టమైనా కానీ బాగా కోలుకొని డిశ్చార్జ్ చేయడానికి రెడీ అయింది... ఎన్టీఆర్ వైద్య సేవ అనే ఈ పథకం చాలా మంది పేదలకు ఉపయోగపడుతూ ఉంటుంది.. దీనివలన ప్రభుత్వ సరోజన వైద్యశాల కర్నూల్ లో ప్రతి నెల 15 మంది దాకా పెద్ద



బైపాస్ ఆపరేషన్లు చేపించుకొని సంతోషంగా ఇళ్లకు వెళుతూ ఉంటారు... ఆమెకు ఎటువంటి సమస్య లేకుండా కలకాలం బాగా జీవించాలని మనం కోరుకుందాం.. ఈ సదుపాయాలు అత్యాధునికమైన వైద్య సదుపాయాలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సిటివిఎస్ విభాగంలో కల్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నా ధన్యవాదాలు...



## ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) ఏప్రిల్, 26:- కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన గవర్నమెంట్ హై స్కూల్ జగ్గంపేట విద్యార్థి అన్నం దేవుల శామ్యూల్ రాజుకి 600కు 579 మార్కులు, జిల్లా పరిషత్ హై స్కూల్ రాజపూడి విద్యార్థిని దేగల సుబ్బలక్ష్మికి 600కు 570 మార్కులు, రాజ్పురి హై స్కూల్ విద్యార్థిని పైలా కావ్య శ్రీ కి 600కు 568 మార్కులు, జిల్లా పరిషత్ హై స్కూల్ మామిడాడ విద్యార్థిని గౌతమి జోష్నాకు566 మార్కులు సాధించారు. వీరందరినీ జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీరంతా మరెన్నో ఉన్నత చదువులు చదువుకుని మంచి ఉద్యోగాలు సాధించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, గండేపల్లి జడ్పిటిసి పరిమి మంగతాయారు బాబు, ఎంఈఓ స్వామి, జిల్లా యుటిఎఫ్ నాయకులు పడాల వీర వెంకట సత్యనారాయణ పి వీ జగ్గంపేట మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సామర్లకోట, రాజానగరం ఏడిపి రోడ్డు పనులు పరిశీలించిన రోడ్లు భవనాలు శాఖామంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్



గండేపల్లి, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) ఏప్రిల్, 26:-కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం సూరంపాలెం శివారు రామేశ్వరం పేట గ్రామం వద్ద సామర్లకోట నుండి రాజానగరం వెళ్లే ఏ డి బి రోడ్డు పనులను పరిశీలించడానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విచ్చేశారు. ముందుగా మంత్రి జనార్దన్ రెడ్డికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఆర్ అండ్ బి ఇంజనీర్లు, రోడ్ కాంట్రాక్టర్ బి ఎస్ ఆర్ ఇన్ఫ్రా టెక్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ తో కలిసి రోడ్డు పనులు పరిశీలించారు.,ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మంత్రి తో మాట్లాడుతూ ఈ సర్కిల్ లో విద్యాసంస్థలు ఎక్కువగా ఉండటం తో హాస్టల్స్, స్టడీ సెంటర్ లు ఉన్నాయని వీటన్నిటికీ అనువుగా ఇక్కడ ప్లే ఓవర్ క్లోజ్ బ్రిడ్జి కాకుండా పిల్లర్స్ పై ఏర్పాటు చేయాలని మంత్రికి ఎమ్మెల్యే నెహ్రూ విన్నవించుకున్నారు. మంత్రి ఎమ్మెల్యే తో అన్ని రకాలుగా పరిశీలించి దానిపై తగు చర్యలు తీసుకుంటానని మంత్రి అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో మిగిలి ఉన్న రోడ్ల గురించి మంత్రికి దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు,పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం,ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, పాలచర్ల సత్యనారాయణ, ఆర్ అండ్ బి ఎస్ ఈ జి. కాంత్, ఏఈలు ఎస్ బి వై రెడ్డి, బి రాము, కే రవీంద్ర, జి శ్రీనివాస్, బి ప్రసాద్ బాబు, టిడిపి నాయకులు కుంచే రామకృష్ణ, పోసిన బాబురావు, గింజల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## శరవేగంగా యల్లమిల్లి కే గోపాలపురం బీటీ రోడ్డు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) ఏప్రిల్, 26:- కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం యల్లమిల్లి నుండి కె గోపాలపురం వరకు 14 కిలోమీటర్లు మూడు కోట్ల 20 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. శనివారం సాయంత్రం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్లన్నీ నిర్మాణం సర్వేయంగా సాగుతుందని ముఖ్యంగా జగ్గంపేట నియోజకవర్గంలో గ్రామీణ రోడ్లన్నీ కూడా నిర్మాణం చేయడం జరుగుతుందని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు చాలా వరకు పూర్తి చేసుకున్నామని రానున్న రోజుల్లో సిమెంట్ డ్రైన్లు కూడా ఏర్పాటు చేసి ప్రజలకు మౌలిక అవసరాలు తీరుస్తామని ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అన్ని రహదారులు పూర్తిస్థాయిలో నిర్మాణం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పాలచర్ల సత్యనారాయణ, ఆర్ అండ్ బి ఇంజనీర్లు పాల్గొన్నారు.

## సమ్మర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) ఏప్రిల్, 26: కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణంల గుర్రప్పాలెం రోడ్డులో శ్రీ బాలాజీ రైస్ మిల్ ఎదుట ఉన్న గ్రౌండ్లో జగ్గంపేట యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు ప్రారంభోత్సవంలో పాల్గొన్న జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్. జగంపేట యూత్ సమ్మర్ ప్రీమియర్ లీగ్ పేరిట క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యి క్రీడాకారులు అందరిని పలకరించి ఆల్ ది బెస్ట్ తెలియజేశారు.టోర్నీలో మొదటి మ్యాచ్ లెజెండ్స్ కు రైజింగ్ స్టార్స్ కి టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. మ్యాచ్ కి ముందు పహల్గాం ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజనాల శ్రీను, కురుమల్ల నాగేశ్వరరావు, మాదారపు వీరబాబు, మొగిలి గంగాధర్,పులిసి ఐ రాజు, సూరపు రెడ్డి నరేష్, కాయల మణికంఠ, సత్యం శెట్టి గణేష్, గోకేడ ప్రసాద్, గంధం శ్రీనివాస్, గుంట ముక్కల చిన్న,గోన శివ, పొన్నగంటి వీరబాబు ఇతరులు పాల్గొన్నారు.





## మలేరియా నివారణకు ప్రతిష్ట చర్యలు: ఎస్ యు ఓ చీడిపల్లి ప్రసాద్

**రాజవొమ్మంగి, వజ్ర భారతి, ఏప్రిల్ 26. కేవిడి ప్రభాస్:** అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లాగారాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో దోనెలపాలెం గ్రామంలో శనివారం ఇండోర్ రేసిడ్యూయల్ స్ప్రే ఏసియన్ ఐదు శాతం స్ప్రేయింగ్ ప్రణాళిక బద్ధంగా జరిగిందని సోమవారం బోనంగిపాలెం గ్రామంలో స్ప్రేయింగ్ జరుగుతుందని సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ముమ్మరంగా స్ప్రేయింగ్ పనులు జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రతి ఒక్కరూ దోమల నివారణకు గాను ఇంటి లోపల బయట స్ప్రేయింగ్ చేయించుకొని సిబ్బందికి సహకరించాలని,దోమ కాటుకు గురికాకుండా తప్పనిసరిగా దోమతెరలు వాడాలని, ఇంటి, నీటి కుళాయిల పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకొని మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులకు గురికాకుండా చూసుకోవాలని ఆయన అన్నారు.

## పేదలకు ఇంటి స్థలాల కేటాయించండి

తహశీల్దార్ అనంతాచారికి వినతి పత్రం అందజేసిన నిరుపేదలు



ఓడి చెరువు,వజ్ర భారతి ఏప్రిల్ 26:- శ్రీ సత్యసాయి జిల్లా ఓడి చెరువు మండల పరిధిలోని, యం.కొత్తపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని,నిరుపేద కుటుంబాలకు చెందిన పలువురు ఇంటి స్థలాల కోసం, స్థానిక తహసిల్దార్ అనంతాచారికి శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా యం.కొత్తపల్లి,వడ్డివారిపల్లి గ్రామాలలో నివసిస్తూ,సొంతంగా నివాసిత గృహాలు,స్థలాలు లేని ఎన్నో కుటుంబాలు నివసిస్తున్నారని,అటువంటి వారిని ప్రభుత్వం గుర్తించి రెవెన్యూ గ్రామ పరిధిలోని, 219 సర్వే నంబరులో గల ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు, ప్రభుత్వం పక్కా గృహాలను మంజూరు చెయ్యాలని తాసిల్దార్ అనంతాచారిని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, భయపరెడ్డి, నాగరాజు, రామాంజినేయులు,రమణప్ప నారాయణస్వామి, రఫీ,రత్నమ్మ,శారద,మంజుల,లక్ష్మినరసమ్మ,గంగులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ కాలనీలో వీధి విద్యుత్తు దీపాల ఏర్పాటు



హిందూపురం,వజ్ర భారతి ఏప్రిల్ 26:- శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం 11వ వార్డు మోడల్ కాలనీలో,వార్డు కౌన్సిలర్ బీజేపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో,వార్డులో కాళీ కరెక్ట్ స్తంభాలకు హిందూపురం ఎమ్మెల్యే శ్రీ నందమూరి బాలకృష్ణ చొరవతో, నూతన వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ,ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా దూసుకెళ్తోందని, దానికి నిదర్శనం హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో,అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ప్రజల తరఫున అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించిన ఎమ్మెల్యే బాలకృష్ణ కి, మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కి,ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బందికి, మున్సిపల్ కమిషనరకి, అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి, పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి రవి, ప్రతాప్,నాగలక్ష్మి,దీపక్,సాయి, వినయ్ , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రయాణికులను తనిఖీ చేస్తున్న పట్టణ సీఐ రాంబాబు



బాపట్ల జిల్లా (వజ్ర భారతి)ఏప్రిల్ 26: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆధ్వర్యంలో బాపట్ల డిఎస్పి రామాంజనేయులు నేతృత్వంలో బాపట్ల పట్టణంలో పట్టణ సీఐ రాంబాబు సిబ్బందితో కలిసి రైల్వే స్టేషన్ ,పాత బస్టాండ్ ,అత్యధికంగా జనాభా ఉండే అనేక ప్రాంతాలలో ప్రజలను తనిఖీలు చేస్తూ వారి వద్ద ఉన్న బ్యాగులలో అనుమానిత సామాన్లు ఏమైన ఉన్నాయా, ప్రజలకు ఇబ్బంది కలిగించే వస్తువులు ఏమైనా ఉన్నాయా అని పరిశీలిస్తున్న పట్టణ సీఐ రాంబాబు.



## ఉత్తరకంచిలో జనసేన జెండా ఆవిష్కరించిన జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు

**ప్రత్తిపాడు, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజవర్గం ఇంచార్జ్ ఏం రాజశేఖర్) ఏప్రిల్, 26:-** ప్రతి గ్రామంలో జనసేన జెండా రెపరెపలాడించడమే తమ లక్ష్యమని కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షుడు,కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)అన్నారు.ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు శీరం శ్రీను,గ్రామ అధ్యక్షుడు కుప్పెన శ్రీను అధ్యక్షతన ఉత్తరకంచి గ్రామ జన సైనికులు ఆధ్వర్యంలో జనసేన జెండా స్తూపాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు విచ్చేసి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ తో కలిసి జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తుమ్మల బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ,ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతోనే సాధ్యమైందమన్నారు.రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు 24 గంటల్లో ధాన్యం సొమ్ము రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు.కూటమి ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, వైసిపి ప్రభుత్వం లాగా మాటల ప్రభుత్వం కాదన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీరమయ్యాయన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పెంటకో మోహన్,సంయుక్త కార్యదర్శి దాసం శేషారావు,జనసేన నాయకులు రామకుర్తి కామేష్,గాబు సుభాష్,కరణం సుబ్రహ్మణ్యం,తలపంటి బుజ్జి,దలే జ్యోతి,మేకల కృష్ణ, పిల్లా పద్మరాజు,గంగిరెడ్ల మణికంఠ,అచ్చే వీరబాబు,గుండం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు హేమ వర్షిని ఎంపిక



**తాడేపల్లిగూడెం, వజ్రభారతి, ఏప్రిల్ 26, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** తాడేపల్లిగూడెం ఒమ్మి హేమ వర్షిని రాష్ట్రస్థాయిలో స్పెషల్ ఒలంపిక్స్ భారత్ క్రీడా పోటీల్లో జాతీయస్థాయి ఆటల పోటీలకు ఎంపికైనట్లు తండ్రి రాము తల్లి మహాలక్ష్మి తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా అమ్మాయి ఇటీవల 10వ తరగతిలో ఉత్తీర్ణత సాదించడంతోపాటు జాతీయస్థాయిలో ఆటల పోటీలకు ఎంపిక అవ్వటం సంతోషాన్ని కలిగించిందని చెప్పారు .మా పాప అభివృద్ధికి శిక్షణ ఇచ్చిన భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులకు సమగ్ర శిక్ష వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు .దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు పిల్లల లోపాన్ని చూడవద్దని , నార్మల్ పిల్లతో సమానంగా పిల్లలను ప్రోత్సహిస్తూ చదువుకునేలా చైతన్యం కలిగించాలని తెలిపారు. హేమ వర్షిని తల్లిదండ్రులకు భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్ కే బాల ఈశ్వరయ్య అభినందనలు తెలిపారు .సమాజంలో దివ్యాంగుల పిల్లలను ప్రత్యేకంగా చూడకుండా మనలో ఒకరిగా భావించి చదువుకునేలా ప్రోత్సహించాలని అప్పుడే అని రంగాల్లో రాణించగలుగుతారని తెలిపారు.

## అనుమానంతో వ్యక్తిపై దాడి

**రేపల్లె లో యువకుడు పై కత్తితో దాడి.**

**చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న యువకుడు**



**బాపట్ల జిల్లా (వజ్ర భారతి) ఏప్రిల్ 26:** బాపట్ల జిల్లా రేపల్లె పట్టణం ఐదవ వార్డ్ లో దేవరపల్లి నవీన్ అనే యువకుడి పై సమీపంలో అద్దెకి ఉంటున్న దేవరకొండ కోటి తన భార్యపై అనుమానంతో నవీన్ అనే వ్యక్తిని కత్తితో దాడి చేసి తీవ్ర గాయాలు చేశాడు నవీన్ అనే వ్యక్తి చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న నవీన్ మెరుగైన చికిత్స కోసం గుంటూరుకు తరలించినట్టు సమాచారం... పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...

# జగ్గంపేట మండల ప్రభుత్వ ఉద్యోగుల రక్తదాన శిబిరం

### ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) ఏప్రిల్, 26:-** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జగ్గంపేట మార్కెట్ కమిటీ భవనం లో జగ్గంపేట మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వారు ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉద్యోగుల రక్తదాన శిబిరాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతులు మీదుగా ప్రారంభించారు. రెడ్ క్రాస్ డాక్టర్ పరాసార ఆధ్వర్యంలో రక్తాన్ని సేకరించారు. అనంతరం రక్తదానం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను పేరుపేరునా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూనే స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో భాగంగా ఈరోజు రక్తదానం చేయడం చాలా అభినందనీయమని అన్నదానం చేస్తే ఆరోజు ఆకలి తీరుతుందని, విద్యాదానం చేస్తే మంచి ప్రయోజకులు అవుతారని, కానీ ప్రమాదంలో గాయపడి రక్తం కోసం ఎదురుచూస్తున్న వారికి రక్త దానం చేసి మీరందరూ ప్రాణదాత అవుతున్నారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తం దానం ఇవ్వడం ద్వారా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు రాకుండా మంచి ఆరోగ్యంతో జీవనం సాగించవచ్చని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపీపీ అత్తులూ నాగబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ఎమ్మార్వో శ్రీరామ్, సిడిపిఓ పూర్ణిమ, ఎంఈఓ స్వామి, జిల్లా యుటిఎఫ్ నాయకులు పడాల వీర వెంకట సత్యనారాయణ పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, వీఆర్ఏలు, యుటిఎఫ్ నాయకులు సచివాలయ సిబ్బంది, ఎన్ఆర్జిఎస్ సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు.

# డ్వాక్రా మహిళలు స్థానిక ఎమ్మెల్యే కు ఫిర్యాదు

**మాకు తెలియకుండా మా ఒక్కొక్కరి పై లక్షల్లో రుణాలు పొందిన ఆర్పీలు.. లబోదిబోమంటున్న.. డ్వాక్రా మహిళలు స్పందించిన శాసనసభ్యులు**

**టిడిపి అయినా వైసీపీ అయిన న్యాయం చేస్తా .. కలెక్టర్ కు ఫిర్యాదు చేయమని సిబ్బందిని ఆదేశించిన శాసనసభ్యులు నరేంద్ర వర్మ**



బాపట్ల జిల్లా (వజ్ర భారతి) ఏప్రిల్ 26: బాపట్ల పట్టణంలోని 24వ వార్డులోని ఆర్పి పై డ్వాక్రా సంఘాలలోని సభ్యులు స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కు తమకు తెలియకుండా ఒక్కొక్కరి పై 2లక్షలు రుణాలు తీసుకుందని రూ 10 వేలు ఇచ్చారని కొందరు డబ్బులు చెల్లించినప్పటికీ చెల్లించలేదని నోటీసులు పంపిస్తున్నారని పిర్యాదు చేశారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ స్పందించి టీడీపీ అయిన వైసీపీ అయిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పేదల వద్ద కోట్లు కొల్లకొట్టవచ్చా అని ఆర్పి నీ ప్రశ్నించగా నా ఆస్తులు చూడండి అంటూ ఎదురు ప్రశ్న వేసింది. గతంలో వార్త ప్రచురించిన పాత్రికేయునిపై దురుసుగా మాట్లాడింది. ఇదేవిధంగా వార్తలు రాసిన ఎవరైనా డ్వాక్రా మహిళలు పిర్యాదు చేయాలని ప్రయత్నించిన వారిపై దురుసుగా మాట్లాడుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఒక పాత్రికేయుడు ఆమెకు తెలియకుండా ఆ వార్డులో అడుగు ఎందుకు పెడుతున్నారని ఆమె ప్రశ్నించడం ఆచార్యానికి గురి చేసింది. ఇది ఇలా ఉండగా సభ్యులకు తెలియకుండా వారి పేర్లతో తీసుకున్న బ్యాంకు రుణాలు ఎవరెవరు కలిపి తీసుకున్నారు. ఎంత మంది ప్రమేయం ఉంది అనేది నిగ్గు తేల్చాల్సి ఉంది. బ్యాంక్ అధికారులు, మెప్మా లో పని చేసిన సీఎంఎం, సి ఓ లు ఆర్పి ప్రమేయం ఎంత ఉందో కూడా తెలియాలి అంటే పూర్తి స్థాయి విచారణ చేపడితే గాని తెలియదు అందుకు నిజంగా అధికారులు ముందు అడుగు వేస్తారా లేదా ఇంతటితో వదిలేస్తారో వేచి చూడాలి అంతే కాదు బాపట్ల పట్టణంలో పేదలకు తెలియ కుండా ఎన్ని వార్డులలో ఈవిధంగా ఆర్పి లు తీసుకున్నారో కూడా బయటకు వస్తుంది ప్రధానంగా నాలుగు వార్డులలో ఈవిధంగా జరిగినట్లు పట్టణంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా బ్యాంకు నోటీసులు తీసుకున్న వారు ఆర్పి లను ప్రశ్నిస్తుండటంతో వారు తీర్మానంలో లోను మీకు ఎటువంటి సంబంధం లేదని రాశి సభ్యులతో సంతకం చేయించి ఆర్పి సంతకం చేస్తే సరిపోతుందని మభ్బి పెడుతున్నట్లు తెలుస్తుంది. వాటిపైన విచారణ జరిగితే గాని ఎంత మొత్తంలో అవినీతి జరిగిందో ఎవరెవరు నష్టపోయారో తెలుస్తుంది. చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఎంతోమంది అమాయకులు నష్టపోవాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# పెహల్గాం అమరులకు నివాళులు అర్పిస్తూ శాంతియుత ర్యాలీ మరియు మానవహారం ఏర్పాటు భారతీయుల ఐక్యతకు నిదర్శనం....

**రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు**



బాపట్ల జిల్లా (వజ్ర భారతి) ఏప్రిల్ 26: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్త మాజీ సైనిక సంఘాల నిరసన మరియు కొవ్వొత్తుల ర్యాలీలలో భాగంగా, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో నిర్వహించిన శాంతియుత నిరసన ర్యాలీ మరియు అంబేద్కర్ సర్కిల్ దగ్గర ఏర్పాటు చేయబడిన మానవహారం కార్యక్రమాలలో పాల్గొని ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన భారతీయులకు నివాళులు మరియు జోహార్లు అర్పించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ, అసువులు బాసిన భారతీయులకు నివాళులు అర్పించి, ఉగ్రవాదాన్ని మట్టుబెట్టాలి అనే నినాదంతో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆయన సాక్షిగా ఏర్పాటు చేసిన మానవహారానికి పార్టీలకు అతీతంగా జనసేన నాయకులు కూడా పాల్గొనటం అభినందనీయం అని కొనియాడారు. మాజీ సైనికులతో పాటు మానవహారానికి జనసైనికులను పంపించిన బాపట్ల ఇన్చార్జి శ్రీమన్నారాయణకు కు కూడా ప్రత్యేకమైన అభినందనలు తెలియ జేసిన రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర. బాపట్లలో నే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ జెండాలు పక్కన బెట్టి నిరసన మరియు కొవ్వొత్తుల ర్యాలీ లు నిర్వహిస్తూ శాంతియుత ధర్నాలు లాంటి కార్యక్రమాలు నిర్వహిస్థూ దేశ ఐక్యతను చాటుతున్న టీడీపీ, వైసీపీ, బీజేపీ, కమ్యూనిస్టు పార్టీల నాయకులకు కూడా రాష్ట్ర వ్యాప్త మాజీ సైనికుల తరపున అభినందనలు తెలిపారు. ఎవరో కొంత మంది దుష్టులు దుర్మార్గులు ఉగ్రవాదులు గా మారి విదేశీ శక్తుల కనుసన్నల్లో దాడులు చేసినంత మాత్రాన మొత్తం ముస్లిం సోదరులను కించ పరిచే విధంగా ఎవరూ మాట్లాడవద్దని హితవు పలికారు. భారత దేశ నిర్మాణంలో హిందువులతో పాటు, ముస్లింలది మరియు క్రైస్తవుల ది కూడా కీలక పాత్ర ఉంది అనటంలో సందేహమే లేదు అని తెలియ జేశారు. భారతదేశ సైన్యంలో ముస్లింలు క్రైస్తవులు కూడా తమ ప్రాణాలను అర్పిస్తూ సేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవాలి అని చెప్పారు. పటిష్టమైన రాజ్యాంగ నీడలో ఉంటున్న అశేషమైన భారతీయులను విచ్ఛిన్నం చేయుటకు విదేశీ శక్తులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టటానికి భారతీయ సేనలు సిద్ధంగా ఉన్నాయి అని తెలియ జేశారు. అంతిమంగా నావెల్ ఆఫీసర్ వినయ్ నర్వాల్ తో పాటు అసువులు బాసిన భారతీయులకు జోహార్లు భారతమాతకు జేజేలు పలికారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది వీర మహిళ మాదురి, ఉపాధ్యాయులు చిల్ల సత్యనారాయణ, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, ఏమినేని చిన తిరుపతి రావు, అబ్దుల్ రజాక్, తాడివాక రుఖ్మ ధర రావు, షేక్ బాజీ, కే ఆంజనేయులు, పసుపులేటి ప్రసాద్, డి వెంకటేశ్వర్లు, రాజేష్ నాయుడు, పీఠ సారధి, వెంకటకృష్ణ రెడ్డి, వీరస్వామి, రాంప్రసాద్ రెడ్డి , బసివి రెడ్డి, ఉమ్మారెడ్డి కృష్ణ, ఎం.కె రెడ్డి, తోట వెంకట రమణ, ఎస్ ఎల్ ఎన్ ప్రసాద్, పోతురాజు రెడ్డి, సింగయ్య, నంగనం నాగరాజ్ మొదలగు మాజీ సైనికులు మరియు రత్న కుమార్, సంజయ్, కర్లపాలెం దాదా, ఏసుబాబు, బాబి మొదలగు జనసైనికులు పాల్గొన్నారు.




# జమ్మూ-కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: వజ్ర భారతి,ఏప్రిల్ 26:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఏఐసీసీ పిలుపుమేరకు టి పి సి సి సభ్యులు నాగ సీతారాములు ఆధ్వర్యంలో జమ్మూ-కాశ్మీర్‌లో ఉగ్ర దాడిని ఖండిస్తూ మృతులకు సంతాపంగా కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించి, మృతి చెందిన పర్యాటకులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసి సభ్యులు నాగ సీతారాములు మాట్లాడుతూ దాడి చేసిన ముష్కర్లపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో టూరిస్టులపై ఉగ్ర వాదులు విచక్షణారహితంగా దాడి చేసి కాల్పులు జరపడం అమానుషం అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, పట్టణ ప్రముఖులు కోనేరు పూర్ణ చందర్, పల్లపోతు వాసు, వై శ్రీనివాస్ రెడ్డి మరియు జిల్లా,మండల,అనుబంధం సంఘం నాయకులు తదితరుల పాల్గొన్నారు.

# చైత్యభూమి ఉద్యమ యాత్రలో నారాయణపేట్ వాసులు



**వజ్రభారతి దినపత్రిక తెలంగాణ స్టేట్ బ్యూరో. ఏప్రిల్ 26:** జిల్లా నారాయణపేట్, మండలం మక్తల్, గుడిగండ్ల గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం (అయుసం) కార్యకర్తలు చైత్యభూమిని సందర్శించారు. శుక్రవారం సాయంత్రం ముంబైలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి చారిత్రాత్మక సమాధిఐన చైత్యభూమికి గుడిగండ్ల 13మంది యువటీం వచ్చి ఘనంగా నివాళి అర్పించారు. వారికి తోడుగా స్థానిక డైనమిక్ బీజేపీ యువనేత మేకల హనుమంతు బోయ అతిథులకు పేరుపేరున "నీలి కండువా" కప్పి జైభీం నినాదంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆ ఊరి అంబేడ్కరైట్ మిషనరీ టీచర్ హనుమంతు మాట్లాడుతూ చైత్యభూమిని సందర్శించడం తమ జీవితం ధన్యమైందన్నారు. బాబాసాహెబ్ స్ఫూర్తితో తాము ఆయన సిద్ధాంతాన్ని విస్తరింపజేయడం, బహుజన రాజ్యాధికార ఉద్యమం మరింత ముందుకు తీసుకెళ్తామని చైత్యభూమి సాక్షిగా శపథం చేశారు. మరో అతిథి చెట్టుక్రింది బాలరాజు ఇటీవల కశ్మీర్ లో జరిగిన పర్యాటక నరమేధాన్ని తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. ఈ సందర్శన భేటీలో అయుసం భీమ సైనికులైన లొద్ద శ్రీనివాస్, జట్రం బాలరాజ్, గండి వెంకటేష్, లొద్ద వేణు, చిలుగారి సాయికుమార్, పోర్ల బాల%శీ%జీ, చెట్టుకింది నవీన్, లంబడి ఈశ్వర్, గుడిగండ్ల శ్రీతేజ, లొద్ద వెంకటేష్, దేవరకద్ర సాయికుమార్, సహాయకులుగా మూలనివాసి మాలజీ ఉన్నారు.

# ఉగ్రవాదం పై ఉక్కుపాదం మోపుతాం.. బిజెపి

**జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదాన్ని నిరసిస్తూ సత్తుపల్లిలో బంద్ విజయవంతం**

**గుంట నక్కలను కూడా వదలమని అన్నారు బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్, పుల్లారావు యాదవ్**





**సత్తుపల్లి ఏప్రిల్ 26 (వజ్రభరతి తెలుగు దినపత్రిక ప్రతినిధి ):** సత్తుపల్లి బిజెపి మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో సతుపల్లి పట్టణం బంద్ విజయవంతం గా స్వచ్ఛందంగా చేయడం జరిగింది ఈ సందర్భంగా ఇస్లామిక్ ఉగ్రవాదం పై ఉక్కుపాదం మోపుతామని వారికి సహకరించే గుంట నక్కలను కూడా వదలమని అన్నారు బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్, పుల్లారావు యాదవ్.సత్తుపల్లి పట్టణంలో నేడు జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బంద్ కి పిలుపునిచ్చారు. సత్తుపల్లి వర్తక సంఘాలు కూడా బంద్ కు మద్దతు తెలుపుతూ స్వచ్ఛందంగా షాపులు మూసివేశారు. ఈ సందర్భంగా నంబూరి మాట్లాడుతూ ఈ బంద్ కి సహకరించిన సత్తుపల్లి పట్టణం లోని దుకాణదారులకు,ఉద్యోగస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. కాశ్మీర్ లో జరిగిన దాడిని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం వదిలిపెట్టదని ఉగ్రవాదం పై ఉక్కుపాదం మోపుతామని ఉగ్రవాదులకు సహకరించే పార్టీలను,వ్యక్తులను దేశం వదిలి పారిపోయేలా చేస్తామని ఆయన అన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్, పుల్లారావు యాదవ్ మాట్లాడుతూ ఈ దేశంలోని ఆర్టికల్ 370,ట్రిపుల్ తలాక్,వక్ఫ్ బోర్డు నియంత్రణ చట్టం వంటివి తెచ్చి ముస్లిం వర్గానికి మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయడమే లక్ష్యంగా జరిగిన ఈ ఉగ్రదాడిని ఖండిస్తున్నామని ఆయన అన్నారు. బంద్ కి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, వేంసూర్ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు పర్శ రాంబాబు, కృష్ణయ్య, సత్తుపల్లి బిజెపి మండల కార్యదర్శి శాలి శివకృష్ణ, వసంతరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, మంద శివకృష్ణ యాదవ్, తెనాలి అశోక్ కుమార్,మెరుగు శేషగిరిరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగస్వామి, సుబ్రమణ్యం, కార్తీక్ యాదవ్, రాము. రేచర్ల చందు.తదితరులు. పాల్గొన్నారు.







# బి.ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని కోరుతూ పాదయాత్ర

**కాంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు**

**హన్మకొండ:** వజ్రభారతి, ఏప్రిల్ 26: ఈ నెల 27న, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్కతుర్తి గ్రామంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని కోరుతూ పాదయాత్ర చేపట్టిన భారత రాష్ట్ర సమితి పార్టీ (బీఆర్ఎస్) సీనియర్ నాయకులు, కేసీఆర్ భక్తుడు కాంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ కోసం ప్రత్యేక ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు మన కేసీఆర్ అనీ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అన్ని విధాలుగా మన రాష్ట్రాన్ని దేశంలోని అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు. మన ఇంటి పార్టీ పండుగకు స్వచ్ఛందంగా తరలివద్దాం విజయవంతం చేద్దాం. ఉద్యమ పార్టీ నాయకుడే ముఖ్యమంత్రిగా తెలంగాణను దేశానికి రోల్ మోడల్ చేసిన కేసిఆర్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్య చరణకు దిశా నిర్దేశం చేయనున్న అధినేత గతంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని చరిత్ర బిఆర్ఎస్ కు ఉందని 14ఏళ్లు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశానికి రోల్ మోడల్ చేశాడన్నారు,సబ్బండ వర్గాలకు సంక్షేమని ఈపాదయాత్ర హుస్నాబాద్, బీమదేవరపల్లి నుండి ఎల్కతుర్తి (సభప్రాంగణం) వరకు కొనసాగుతుందని రాజు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీ ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి భరోసా కలిపించరా??

**శోక సంద్రం లో ఉన్న కుటుంబాన్ని లెక్క చేయని ఇసుకసురులు, అధికారులు**

**దళితులని భావించి చులకన చేస్తున్న దీన స్థితి ..సాక్ష్యాలను ఇచ్చిన నిందితుని పై చర్యలు ఏవి**



బాపట్ల జిల్లా ( వజ్ర భారతి) ఏప్రిల్ 26: కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో ఇసుకాసురుల దెబ్బకు దళిత బిడ్డ ప్రాణాలు కోల్పోయాడు. ప్రభుత్వ భూమి ఎక్కడ ఉంది అని భావించిదీనిలో ఇసుక త్రవ్వి సొమ్ము లక్షల్లో సంపాదించారు. చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు కొందరు అడ్డుకోవడం వల్ల కొంత భూమి త్రవ్వి త్రవ్వినమట్టి పక్కనే వదిలి వెళ్లిపోయారు. అప్పటి నుండి ఆ ప్రదేశాన్ని ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈత మోజు ఉన్న పెద్దలు, పిల్లలు అక్కడికి చేరుకున్నారు. అప్పుడు ఆ ఇసుక తీసిన ప్రదేశం గురించి అవగాహన లేక చిన్నారులు నీటిలోమునగటానికి వెళ్లారు. అప్పుడు ఈత రాని15 సంవత్సరాలు ఉన్న ప్రవీణ్ ను ఒక తెలిసిన సన్నీ అనే యువకుడు లోతులో తోయటం తో తుది శ్వాస ప్రవీణ్ విడిచాడు.అసలు ప్రాణం పోవటానికి కారణం ఇసుక తీసిన వారు మరియు సున్నీ. దీనికి సంబంధించిన సాక్ష్యాలు కూడా పూర్తి స్థాయిలో పోలీస్ శాఖ కు బాధిత కుటుంబం అందించారు. కానీ చావుకు కారణం అయిన వారి జీవితం ఆనంద మాయం గా మార్చారు ఇసుకసురులు. ఈ సంఘటన కోసం పోలీస్ స్టేషన్ చుట్టూ అనేక రోజులు తిరిగిన తప్పు చేసిన వారి పై చర్యలు తీసుకోలేదు. దీనికి ప్రధాన కారణం రాజకీయ నాయకుల పని తీరా??అనేది కొందరి భావన. రాజకీయ పలుకుబడి కేవలం అబివృద్ధి కోసం మాత్రమే చేయాలి కానీ ఇలా చేయటం ఎందుకు అని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలు చనిపోయిన కుటుంబం కూడా టీడీపీ లో పని చేసిన వారు అనేది యాజలి గ్రామంలో, ఇసుకసురులు తెలిసిన నిజమే. కానీ చర్యలు ఎందుకు ఆపుతున్నారు. ఈ అంశం పై దళిత నాయకులు ఆదిక సంఖ్యలో పాల్గొని ధర్నా కూడా చేసే అవకాశం లేకపోలేదు. ఇప్పటికన్న సంబంధిత వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి అని బాధిత కుటుంబ%శీ% కోరుతుంది...

# ఉగ్రవాదం అణిచివేయాలి.. దేశ సంరక్షణను కాపాడుకోవాలి..

**టెర్రరిస్టుల దాడిలో మృతి చెందిన వారికి కొవ్వొత్తులతో నివాళులు అర్పించిన జైశ్రీరామ్ ఐక్యవేదిక తెలంగాణ మాల దాసరి కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లు ప్రసాద్**



వైరా (లక్ష్మీపురం) ఏప్రిల్ 26 (వజ్రభారతి తెలుగు దినపత్రిక ప్రతినిధి) జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై ముష్కర్ల అభం శుభం తెలియని వారిపై దాడి చేయడం పై జైశ్రీరామ్ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షుడు మల్లు ప్రసాద్ తెలంగాణ మాల దాసరి కుల సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మద్దెల కిష్టయ్య తీవ్రంగా ఖండించారు. ఖమ్మం జిల్లా వైరా మండలం స్థానాల లక్ష్మీపురం గ్రామంలో పెహల్గాంలో టెర్రరిస్టుల చేతిలో మృతి చెందిన వారికి నివాళులర్పించి కొవ్వొత్తులతో సంతాపాన్ని తెలియజేయడం జరిగింది. అనంతరం జైశ్రీరామ్ వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ మాలదాసరి కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లు ప్రసాద్ మాట్లాడుతూ పర్యాటకుల మీద దాడి చేసిన వారిని వెంటనే పట్టుకొని వారికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఉగ్రవాది దాడులు ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్లిష్టమైన ఈ స్థితిలో పార్టీలకతీతంగా ఉగ్రదాడిని ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఉగ్రవాదులు టూరిస్ట్ ల ప్రాణాలు తీయడంతో పాటు జమ్ము కాశ్మీర్ లోని టూరిజం పై ఆధారపడి జీవిస్తున్న వారి ఉపాధిని దెబ్బ కొట్టారన్నారు. ఉగ్రవాద మూలాలను పూర్తిగా నాశనం చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. 370 ఆర్టికల్ రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్లో ఇప్పుడిప్పుడే శాంతిభద్రతలు కుదుట పడుతున్న వేళ ఉగ్రవాద దాడులు జరగడం విచారకరమన్నారు.నిరాయుధులైన సామాన్యులను చంపడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఉగ్రదాడికి బాధ్యత వహించిన ఉగ్రవాద సంస్థతో పాటు ఉగ్రవాదులకు సహకారం అందించిన ఉగ్రవాదం మూలాలు ఉన్న వారిని కూడా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రతపరమైన లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఉగ్రవాద దాడిలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వాల ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మల్లు కోటి దాసు మల్లు పద్మ మాణిక్యం మంగమ్మ మల్లు వెంకటేశ్వర్లు (బుజ్జి) మేల్నాటి సతీష్ మస్తానమ్మ రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం అంగన్వాడి లో చిన్నారులతో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే

**అంగన్వాడీల ద్వారా మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకొని విద్యార్థులుగా మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి**

**ఐసిడిఎస్ సూపర్వైజర్ మీరాబాయి**



సంగారెడ్డి జిల్లా వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 26 తెలంగాణ రాష్ట్ర బ్యూరో డా.ఏర్పుల శ్రీనివాస్: సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలలో చదువుకుంటున్న చిన్నారి విద్యార్థులతో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి ఘనంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మీరాబాయి ఆచరై అంగన్వాడీల ద్వారా విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందుకొని ఆరోగ్యవంతంగా ఉంటూ చక్కగా విద్యను అభ్యసించి గొప్ప గొప్ప చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఇది కాలన్నారు, చిన్నారుల తల్లిదండ్రులు పిల్లలపైన శ్రద్ధ వహించి మంచి ఆహారాన్ని అందించి చదువుకోవడంలో సంపూర్ణ సహకారాన్ని అందించి మంచి విజ్ఞానవంతులుగా ఎదుగుటకు సహకరించాలన్నారు, విద్యార్థిని విద్యార్థులు ఈరోజు బొల్లారంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం వల్ల విద్యార్థులకు ప్రత్యేకమైనటువంటి అనుభూతి పొంది భవిష్యత్తులో పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగడానికి ఆస్కారం ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ టీచర్ ప్రసన్న, భూలక్ష్మి, అంగన్వాడి ఆయాలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించిన న్యాయవాదులు

తీవ్రవాద దాడుల్లో మరణించిన వ్యక్తుల ఆత్మ శాంతికి కొవ్వొత్తుల ర్యాలీ తో సంతాపం

సీనియర్ న్యాయవాదులు డి. నారాయణ, ఏ. నర్సింగ్ రావు, ఆర్. శ్రీనివాస్, మహమ్మద్ నిజాముద్దీన్ రషీద్





సంగారెడ్డి జిల్లా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 26 తెలంగాణ రాష్ట్ర బ్యూరో. డా.ఏర్పుల శ్రీనివాస్: సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహం (ఐ.బి) వద్ద ఉన్న అమరవీరుల స్తూపం వద్ద జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ, సంఘీభావంగా కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించిన న్యాయవాదులు సామాజిక కార్యకర్తలు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, ఈ దాడిలో సుమారు 28 మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ కిరాతక దాడి యావత్ మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన హేయమైన చర్య. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు మా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాము. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాము. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న మానవ సమాజానికి మంచిదికాదు. ఉగ్రవాదాన్ని సమూలంగా అంతం చేయడానికి అందరూ ఐక్యంగా పనిచేయాలి. ఈ దాడి వెనుక ఉన్న దోషులను కఠినంగా శిక్షించాలి అని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. భవిష్యత్తులో ఇటువంటి దాడులను నిరోధించడానికి అవసరమైన అన్ని చర్యలను అధికారులు తీసుకోవాలి అని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో న్యాయవాదులుడి.నారాయణ, ఎ.నర్సింగ్ రావు,ఆర్.శ్రీనివాస్, మహమ్మద్ నిజామోద్దీన్ రషీద్,ఎన్.వినీల రెడ్డి,టి. శ్రీనివాస్,మహమ్మద్ ఆదిల్, జి.శ్రీకాంత్, సామాజిక కార్యకర్తలు, యం.శ్రీధర్, ప్రవీణ్, రాజమల్లేశం, తదితరులు పాల్గొన్న.

## ప్రతిపక్ష హోదాలో ఉండి అసెంబ్లీలోకి అడుగుపెట్టని వ్యక్తి చలో వరంగల్ అంటూ ప్రజలను అయోమయం చేస్తున్న కెసిఆర్....

యువజన కాంగ్రెస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ....



పటాన్చెరు నియోజకవర్గం వజ్ర భారతి దినపత్రిక ఏప్రిల్26 రిపోర్టర్ జింక గణేష్ : ఒక ప్రతీక ప్రకటనలో యువజన కాంగ్రెస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వరిగుంతం కృష్ణ కెసిఆర్ కోసం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్ష హోదాలో ఉండి ఒక్కరోజు కూడా అసెంబ్లీకి రానోడు చలో వరంగల్ అంటూ బహిరంగ సభ పెట్టడం ప్రజలకు ఎలాంటి మెసేజ్ ఇస్తారని ఆయన తెలిపారు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏమి చేయలేని కేసీఆర్ పదవి అహంకారం తో జనాల సమస్యలను తెలుసుకుని కేసిఆర్ ఈరోజు ఏ ముఖం పెట్టుకొని వరంగల్ బహిరంగ సభలో మాట్లాడుతారని ఆయన సూటిగా ప్రశ్నించారు ఒకవైపు కాశ్మీర్లో ఉగ్రవాదుల చేతిలో అమాయకమైన తెలుగు ప్రజలు కాల్పులకు గురైతే ఒక్కరోజు కూడా సానుభూతి తెలుపని వ్యక్తి తన పార్టీని కాపాడుకోవడం కోసం ఈరోజు చలో వరంగల్ అని ప్రజలను అయోమయం చేయడం సరికాదు అని ఆయన అన్నారు.

## హైదరాబాద్‌లో అక్రమంగా ప్రవేశించిన పాకిస్తాన్ యువకుడి అరెస్ట్



కుత్బుల్లాపూర్ వజ్ర భారతి న్యూస్, ప్రతినిధి :- ఆకుల కరుణ, ఏప్రిల్ 26: దేశంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో ఉన్న పాకిస్థాన్ జాతీయులను తక్షణమే వెనుదిరిపించుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో, హైదరాబాద్‌లో ఓ పాకిస్థాన్ యువకుడు అక్రమంగా ప్రవేశించిన విషయం వెలుగులోకి వచ్చింది. ఫయాజ్ అనే యువకుడు నేపాల్ ద్వారా భారత్‌లోకి చొరబడి, హైదరాబాద్‌లో ఓ యువతిని వివాహం చేసుకున్నాడు. అతడికి వీసా లేకపోవడం, దేశంలో అక్రమంగా ఉంటుండటాన్ని గుర్తించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు వెంటనే అతడిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం అతడిని పోలీసులు లోతుగా విచారిస్తున్నారు. ఫయాజ్ దేశంలోకి ఎలా వచ్చాడు, ఎవరి సహాయంతో ఇక్కడ స్థిరపడ్డాడన్న కోణాల్లో దర్యాప్తు సాగుతోంది. ఈ ఘటన, దేశ భద్రత పరంగా పెద్ద హెచ్చరికగా మారింది. అనుమానాస్పద వ్యక్తుల చలనాలపై మరింత నిఘా పెంచాలని అధికారులు భావిస్తున్నారు.

# పెద్ద అడిశర్లపల్లి మండలంలో భూస్వాములకు ఒక న్యాయం బహుజనులకు ఒక న్యాయమా

### దళితుల బాధలు జిల్లా ఉన్నత అధికారులకు పట్టదా.. అక్రమార్కులపై నేటికీ చర్యలేవి

### ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్, బహుజన సంఘాల నాయకులు తక్షణ చర్యలకుప్రభుత్వాని కిడిమాండ్



నల్గొండ జిల్లా వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 26 జిల్లా స్టాఫ్ రిపోర్టర్.: నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నల్గొండ జిల్లా పెద్ద అడిశ ర్ల పల్లి మండల కేంద్రంలోని.మల్లపురం గ్రామంలో ప్రభుత్వం. ఉచితంగా ఎస్సీలకు మల్లాపురం గ్రామపంచాయతీ లో జిల్లా వెంకమ్మ భర్త పెద్ద అచ్చయ్య పేరు మీద సర్వేనెంబర్ 40/2ప్లాట్ నెంబర్ 01.1992 జనవరి 24 ఉత్తరువు నెంబర్%కూ%/22/92. భూమి విస్తీర్ణం03 సెంట్లు ఇవ్వడం జరిగింది ఇట్టి భూమిలో మైనంపాటి వెంకటరెడ్డి తండ్రి అనంతరెడ్డి40/2 లో1.20 గుంటలు, మైనంపాటి విజయేందర్ రెడ్డి తండ్రి వీరారెడ్డి సర్వేనెంబర్40/2 లో ఎ.0.37 గుంట పట్టా చేసుకోవడం జరిగింది ఈ విషయం గురించి సంబంధిత తాసిల్దార్ పెద్ద అడిసర్లపల్లి గారికి తేదీ23 02 2023 ఆర్డిఓ దేవరకొండ గారికి తేదీ10 12 2024, తేదీ 20 02 2023 దరఖాస్తు చేయడం జరిగింది హెచ్ఆర్సి షెడ్యూల్ క్యాస్ట్ కమిషనర్ గారికి తేదీ24 02 2024 దరఖాస్తు చేయడం జరిగింది నేషనల్ కమిషనర్ ఫర్ దిస్ ఇస్ హైదరాబాద్ వారి%ాతీ.చీశీ.జ%1/2189/2023, తేదీ:21.11.1024 లెటర్ ద్వారా దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి మల్లాపురం గ్రామపంచాయతీ సర్వేనెంబర్ 40 ను సందర్శించడం జరిగింది, వీరు అక్రమంగా ప్రవేశించారు కాబట్టి మీరు కోళ్ల ఫారం బత్తాయి చెట్లు తొలగించాలని చెప్పడం జరిగింది, లేనిచో మేమే తొలగించాల్సి వస్తుంది అప్పుడు మీకు ఎలాంటి వస్తువులు మిగలవు అని ఆర్డిఓ చెప్పడం జరిగింది. అదే మండలంలో దుగ్యాల గ్రామంలో బిసి సామాజిక వర్గానికి చెందిన గుండాల వెంకటయ్య అసైన్డ్ భూమి ఆరు గుంటలు ఉన్నటువంటి దానిని హడావుడిలో అధికారులు ఎంక్వైరీ పెట్టి స్వాధీన పరుచుకున్నారు. కానీ అదే గ్రామంలో109. సర్వే నెంబర్లు మిగులు భూమి సాగు చేసుకుంటున్న.రెడ్డి సామాజిక వర్గానికి చెందినటువంటి వారు ఆరెకరాల భూమి మిగులు భూమి పెద్దమ్మ గడ్డ ఉందని. హైకోర్టును ఆశ్రయించి వారు ఎలాంటి డిక్లరేషన్ రాక బీసీలు ప్రభుత్వం పైన నమ్మకం కోల్పోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా రెడ్డి సామాజిక వర్గానికి న్యాయం చేస్తుందని చెప్పక తప్పదని ఇప్పటికైనా చట్టం వర్గాల వారికి సమన్యాయం చేయాలని ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు ప్రభుత్వం అందరికీ సమన్యాయం చేసి, ఉన్నత వర్గాలు భూమి కబ్జాలో ఉంటే తక్షణమే ఎంక్వయిరీ చేసి సర్వే.నిర్వహించి.నిరుపేదలకు ఇండ్ల స్థలాలకు కేటాయించి న్యాయం చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు . న్యాయం జరగకపోతే మండల జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చూడ్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోనియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కండెల వెంకన్న అన్యపాక సంజీవ బన్నీ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలి

**ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



ఖమ్మం ఏప్రిల్ 26 (వజ్రభారతి తెలుగు దినపత్రిక ప్రతినిధి) సెక్టార్ ఆఫీసర్లకు అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని తద్వారా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సెక్టార్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.శనివారం పోలీస్ స్టేషన్ల పరిధిలో వున్న సెక్టార్ ఇంచార్జి పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సెక్టార్ పోలీసింగ్ ద్వారా నేరాలు అడ్డుకోవడంతో పాటు... ఎప్పుడు,ఏక్షణమైనా మేమున్నామని ప్రజల్లో భరోసా కల్పించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకొవాలని స్పష్టం చేశారు. ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ అభివృద్ధిపథకాలలో భాగంగా నిర్వహించే పలు కార్యక్రమాలలో ఎటువంటి ఆటంకాలు, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయ సహకారం అందించాలని అన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ మోసాలు, లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని అన్నారు. ముఖ్యంగా చిన్న చిన్న భూమి వివాదాలు సైతం పెద్ద సమస్యగా తలెత్తే ఆవకాశం వుంటుంది కాబట్టి స్ధానిక అంశాలపై పూర్తి అవగాహన వుండాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం స్ధానికులకు అవగాహన కల్పించి ప్రోత్సాహించాలని అన్నారు.విజబుల్ పోలీసింగ్,పోలీస్ పెట్రోలింగ్ మరింత పకడ్బందిగా అమలు చేయడం ద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. సున్నిత అంశాలపై తగు జాగ్రత్తలుతీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఏదైనా సమస్యలు వుంటే స్టేషన్ హౌస్ ఆఫీసర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. రాత్రివేళలో నిర్మానుష్య ప్రాంతాలలో గస్తీ పంచాలని, పలు ప్రాంతాలలో ఆసాంఘీక కార్యాకాలపాలపై క్షేత్రస్ధాయిలో దృష్టి పెట్టాలని ఆదేశించారు. రాత్రి సమయంలో ఏటీఎం సెంటర్లు, బ్యాంకులనుసందర్శించాలని, బస్‌స్టాండు, రైల్వే స్టేషన్ల పరిసరాలలో తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ రవీందర్ రెడ్డి,సిఐ స్వామి పాల్గొన్నారు.

# కలహాలొద్దు.. కలిసి ముందుకు వెళ్దాం..

- ఐక్యమత్యంగా నడిస్తేనే అందరికీ సమన్యాయం...
- జీవోఏంఎస్ 98/1964 ప్రకారం ముందుకు వెళ్దాం..
- ప్రతి ఒకరికి న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ సర్కార్ కృషి..
- ఫైవ్ మెన్ కమిటీ న్యాయ బద్ధంగా మత్స్యకారులందరికి న్యాయం చేస్తుందని విశ్వాసం..
- సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి..
- నీలం మధు ముదిరాజ్....



**పటాన్చెరు నియోజకవర్గం వజభారతి దినపత్రిక ఏప్రిల్ 26 రిపోర్టర్‌బీ గణేష్ :** మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి మత్స్యకార సంఘ నాయకులతో కలిసి వేం నరేందర్ రెడ్డి గారిని కలిసిన కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్..మత్స్యకారులు సభ్యత్వాల విషయంలో కలహాలు లేకుండా కలిసికట్టుగా ముందుకు పోవాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మత్స్యకారుల దీర్ఘకాలిక సమస్యలు బీసీ డి నుంచి బీసీ ఎ మరియు రాజకీయ, ఉద్యోగ, ఆర్థిక పరమైన విషయాలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారిని శనివారం హైదరాబాద్ లోని వారి నివాసంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ,వివిధ ముదిరాజ్ సంఘ నాయకులతో కలిసి నీలం మధు కలిశారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన వేం నరేందర్ రెడ్డి గారు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని అన్నారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ మత్స్యకారులకు సభ్యత్వ నమోదు లో పలు సామాజిక వర్గాల మధ్య ఎదురవుతున్న ఇబ్బందులపై స్పందించారు. కలహాలు లేకుండా కలిసి ముందుకు సాగితేనే అందరికి న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణలో మత్స్య సంపద పెరుగుదలకు లోటు లేదని ప్రతిఒక్కరు భేషజాలకు పోకుండా సమస్యను పరిష్కరించుకుందామన్నారు.జీవో ఏం ఎస్ 98/1964 ప్రకారం ముందుకు వెళ్తే సమస్య పరిష్కారానికి మార్గం సులువుతుందని అభిప్రాయపడ్డారు. సామాజిక వర్గాల మధ్య చిన్న చిన్న బేధాభిప్రాయాలతోనే సమస్య ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల సభ్యత్వంలో ఎదురవుతున్న ఇబ్బందుల వలన హైకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన ఫైవ్ మెన్ కమిటీ ముందు ప్రతి ఒక్కరు బేధాభిప్రాయాలు లేకుండా తమ వాదనను వినిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులందరికీ న్యాయం చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. త్వరలో మత్స్యకార సామాజిక వర్గాలంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి మన దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. మేము ముందుండి మన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటామని నాయకులు ప్రకటించారు. ఐక్యమత్యంతో ముందుకు సాగుతేనే రాజకీయ,ఆర్థిక అభ్యున్నతి సాధ్యపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సంయమనం పాటించి మన అందరి హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి నారాయణ, చొప్పరి శంకర్, డిఎల్ పాండు, నీలకంఠం, ప్రభాకర్, గుండ్లపల్లి శ్రీనివాస్, బలరామ్, రమేష్, మద్దెల సంతోష్,గొడుగు శ్రీను,సురేందర్,లక్ష్మణ్,యాదగిరి, శివ, సుంకరబోయిన మహేష్, సతీష్, అశోక్, మాణిక్యరావ్, నారబోయిన శ్రీనివాస్, రాములు, ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా యేసుక్రీస్తు పునరుత్థాన పండుగ

లక్షెట్టిపేట. వజ్ర భారతి, ప్రతినిధి, :- ఏప్రిల్26 : లక్షెట్టిపేట పట్టణంలో శుక్రవారం రాత్రి యేసు పునరుత్తాన జాతర ఘనంగా మొదలయ్యింది. ఈ జాతరకు కుల, మతాల కతీతంగా ప్రజలు హాజరైనారు. క్రైస్తవులు సిలువ వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రార్ధనలు చేశారు. ఫాస్టర్లు మనిషి యొక్క జీవనం ఎలా ఉండాలి, స్వార్థం వీడి, నిజాయితీ గా బతకాలని బైబిల్ చెప్పిందన్నారు. జాతరలో ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ సతీష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ జాతర శనివారం రాత్రి ముగియనున్నది.

# క్షయ వ్యాధి నివారణ కేంద్రంలో ఉద్యోగస్తులు ఉన్నట్టా లేనట్టా




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వజ్ర భారతి,ఏప్రిల్ 26:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం భద్రాచలలో క్షయ వ్యాధి నివారణ కేంద్రంలో పనిచేసే నర్సుల పనితీరు చాలా దారుణంగా తయారైందని క్షయ వ్యాధి రోగులు రోదన పెడుతున్నారు భద్రాచలంలో గల క్షయ వ్యాధి నివారణ కేంద్రంలో పరిస్థితులు, పరిశుభ్రత అత్యంత దారుణంగా ఉన్నాయి, ఇక్కడ పనిచేసే నర్సులు వారి డ్యూటీలు వారే వేసుకుంటూ ఒక్కొక్క షిఫ్ట్ లో కేవలం ఒక గంట డ్యూటీ మాత్రమే చేసి, అంటే ఇంజక్షన్లు ఇచ్చి అక్కడ ఉండకుండా పేషంట్లకు ఏదైనా అవసరమైతే చూసుకోకుండా ఇంటికి వెళ్ళిపోతున్నారు, ఇందులో ఒక్కళ్ళిద్దరు నర్సులు మాత్రం డ్యూటీకి వస్తున్నారో లేదో వస్తే ఇంజక్షన్ వేసి ఎటు వెళ్ళిపోతున్నారో తెలియని పరిస్థితి ఇలా చాలా రోజుల నుండి జరుగుతుంది, క్షయ వ్యాధి నివారణ కేంద్రంలో మరుగుదొడ్ల పరిస్థితి చూస్తే అసలు ఇక్కడ ఏమి జరుగుతుందనేది ఎంత దారుణంగా పరిస్థితి ఉన్నది తెలుస్తుంది, ప్రభుత్వం క్షయ వ్యాధి పేషెంట్లను ఎంతో జాగ్రత్తగా చూసుకోవాలని వారికి మనోధైర్యాన్ని నింపాలని వారి వెనువంటే ఉంటూ వారి కుటుంబ సభ్యులకు కూడా ధైర్యం కల్పిస్తూ వాళ్ళప్రాణాలను కాపాడాలని ఎన్నో లక్షల ఖర్చుపెట్టి ఆసుపత్రులను డాక్టర్లను నర్సులను నియమిస్తే ఇక్కడ భద్రాచలంలో క్షయ వ్యాధి నివారణ కేంద్రంలో పనిచేసే నర్సులు పనితీరు అత్యంత దారుణంగా తయారయింది, దీనిపై పక్కనే ఉన్న ఐటీడీఏ లో ఉన్న డిప్యూటీ అధికారుల పర్యవేక్షణ కూడా లేదు దీనికి ఇన్చార్జిగా ఏ అధికారి, వాళ్ళు ఎక్కడ ఉంటారో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నారు .ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వీళ్ళ పని తీరుపై విచారణ జరిపి క్షయ వ్యాధి నివారణ కేంద్రంలో నిరంతరం, నర్సులు, డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా అలాగే పరిసరాలు, పరిశుభ్రంగా ,ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

# ప్రతి జిల్లాకు ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ మొబైల్ ల్యాబ్




కుతుబుల్లాపూర్ వజ్ర భారతి న్యూస్, ప్రతినిధి : ఆకుల కరుణ ఏప్రిల్ 26: ఆహార కల్తీని అరికట్టేందుకు ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోంది. ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఐదు ఫుడ్ టెస్టింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. తాజాగా, హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో "ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్" మొబైల్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచిస్తోంది. గ్రేటర్ పరిధిలో సుమారు 70 వేలకుపైగా ఆహార విక్రయ కేంద్రాలు ఉన్నట్లు అంచనా వేయడంతో, అక్కడ ఉన్నత ప్రమాణాలతో ఆహార నాణ్యతను పరీక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మొబైల్ ల్యాబ్స్ ద్వారా తక్షణ పరీక్షలు నిర్వహించి, కల్తీ ఆహారాన్ని గుర్తించి చర్యలు తీసుకునే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. సురక్షిత ఆహారం అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు స్పష్టం చేశారు. మొబైల్ ల్యాబ్స్ ప్రారంభం వల్ల ప్రజలకు నాణ్యమైన ఆహారం అందుబాటులోకి రానుండటంతో ఆరోగ్య పరిరక్షణకు మద్దతు లభించనుంది.

# జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన అమీన్పూర్ మున్సిపల్‌లోని దుర్గా నగర్ కాలనీ వాసులు.....

## 164 సర్వే నంబర్ గల ప్రభుత్వ భూమిని ఆటస్థలం పార్కుకి కేటాయించండి...

## కలెక్టర్ కి వినతి పత్రం అందించిన కిష్టారెడ్డిపేట్ దుర్గానగర్ కాలనీ వాసులు..

## ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్...




**పటాన్చెరు నియోజకవర్గం వజ్రభారతి దినపత్రిక ఏప్రిల్26 రిపోర్టర్ బీగణేష్ :** పటాన్చెరువు నియోజవర్గం అమీన్‌పూర్ మున్సిపాలిటీ, కిష్టారెడ్డి పేట్ గ్రామ పరిధిలో గల దుర్గానగర్ కాలనీ పిల్లలు ఆడుకోవడానికి పక్కనే ఉన్నటువంటి 164 సర్వే నంబర్లు గల ప్రభుత్వ భూమిని ఆటస్థలం కోసం పార్కు కొరకు భూమి కేటాయించేందుకు జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అమీన్పూర్ మున్సిపల్ బిరంగూడ బాలాజీ కన్వెన్షన్ లో భూ భారతి ప్రోటల్ అవగాహన కార్యక్రమం జరిగింది అమీన్పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు దుర్గానగర్ వెల్ఫేర్ మెంబర్స్ అసోసియేషన్ కిష్టారెడ్డిపేట సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కలిసి కిష్టారెడ్డిపేట దుర్గా నగర్ సుమారు 18 కాలనీలు 70 అపార్ట్మెంట్ లకు సంబంధించిన చిన్నపిల్లలు ఆడుకోవడం కోసం క్రీడా స్థలం ఏర్పాటు చేయాలంటూ కాలనీవాసులతో కలిసి బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు...సంగారెడ్డి, ఏప్రిల్ 26.04.25 రోజున సంఘ సామూహిక అభివృద్ధి దిశగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఐఏఎస్ అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డి పేట్ దుర్గానగర్ కాలనీ లో పిల్లలు ఆడుకోవడానికి వెంటనే ఆటస్థలం అభివృద్ధి కోసం కిష్టారెడ్డిపేట్ సర్వే నంబర్ 164 లో గల ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు అమీన్పూర్ తాసిల్దార్ అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు అమీన్‌పూర్ ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్‌కు తక్షణమే చర్యలు తీసుకోవాలనిసూచించారు.కార్యక్రమాని అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ నేతృత్వంలో దుర్గానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారిని కలిసి వారితో మాట్లాడుతూ దుర్గా నగర్ కాలనీలో సుమారు 1900ం అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు 560ం ఇండివిజల్ ఇండ్లలో నివసిస్తున్న కుటుంబాలకు చెందిన సుమారు 2500 నుండి 3000 వరకు పిల్లలు క్రీడా స్థలం లేక రోడ్లపై ఆడుకుంటూ ఎన్నెన్నో ప్రమాదాలకు గురవుతున్నారని విన్నవించారు.చిన్న పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్య తీవ్రతను గుర్తించిన జిల్లా కలెక్టర్ తక్షణమే ఉన్నత అధికారులతో మాట్లాడి సర్వే నం.164లోని ప్రభుత్వ భూమిని పిల్లల పార్కు మరియు ఆటస్థలం అభివృద్ధి కోసం కేటాయించేందుకు ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత ఉన్నత అధికారులకు వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్, దుర్గానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ సముద్రాల రాకేష్, అసోసియేషన్ సలహాదారు శ్రీ రాజేందర్ గౌడ్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు పన్యాల శ్రీనివాస్ రెడ్డి.మరియు దుర్గా నగర్ లో ఉన్నటువంటి 18 కాలనీలా నాయకులు 70 అపార్ట్మెంట్ల నాయకులు కాలనీలకు చెందిన లోటస్ ఫ్లోరా, కార్తిక ప్రైడ్,ఎలైట్ బ్లిస్, మేహర్ వ్యాలీ, బాలాజీ ఎలిగెన్స్, ఎస్ఎన్ ప్యారడైజ్ అపార్ట్‌మెంట్ సభ్యులు రాకేష్. కె.సుధాకర్ రెడ్డి, జైరామి రెడ్డి, శ్రీనివాస్, నిరంజన్ రెడ్డి, నాగేంద్ర, మురళి, అరుణ్ కుమార్, ఆదిత్య, వెంకటరమణ, కిరణ్, జావీద్ తదితరులు పాల్గొన్నారు. దుర్గా నగర్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలుపుతూ పిల్లల భద్రత కోసం వెంటనే తీసుకున్న చర్యలకు హర్షం వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ తీసుకున్న నిర్ణయం దుర్గానగర్ కాలనీకి సురక్షితమైన ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని భావిస్తున్నారు..

# దేశ ప్రజలంతా ఐక్యం కావాలి పెద్ద ఎత్తున అపురూప కాలనీలో శాంతి ర్యాలీ



కుత్బుల్లాపూర్ వజ్రభారతి దినపత్రిక ,ప్రతినిధి:-ఆకుల కరుణ,ఏప్రిల్ 26: పహల్గాం (కశ్మీర్) లో జరిగిన ముష్కరుల దాడి దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. పాకిస్థాన్ మద్దతుతో జరిగిన ఈ దాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై యువజన సంఘం ఆధ్వర్యంలో జీడిమెట్ల అపురూప కాలనీలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు యువకులు, ప్రజలు పాల్గొని మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ర్యాలీలో పాల్గొన్న వారు మాట్లాడుతూ, అమాయకులపై ముష్కరులు చేసిన ఈ హింసా చర్యలు మానవత్వానికి మచ్చ అని తీవ్రంగా ఖండించారు. దేశ భద్రతను కాపాడేందుకు, తీవ్రవాదాన్ని నరికేందుకు ప్రతి ఒక్కరు ఏకమై కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. దేశం ముందుకు సాగాలంటే మనమంతా ఒకటిగా ఉండాలని, ముష్కరుల కుట్రలను సమూలంగా రూపుమాపాలని వారు స్పష్టం చేశారు. దేశ ప్రజలందరూ ఐక్యంగా నిలబడితేనే శాంతి, భద్రత, అభివృద్ధి సాధ్యమవుతాయని ర్యాలీలో పాల్గొన్న వారు వెల్లడించారు. మృతుల త్యాగం వృథా కాకుండా చూడాలని, భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరగకుండా మనందరం చైతన్యంతో ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు.




# కొలిక్కి వచ్చిన పార్టీ మండల అధ్యక్షుల నియామకం

తాళ్లపూడి / కొవ్వూరు, వజ్ర భారతి కొవ్వూరు నియోజక వర్గం లో మండల నాయకత్వాలు నియామకం ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. కొవ్వూరు నియోజక వర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త తలారి వెంకట్రావు అన్ని వర్గాలకు కులాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జాబితాలు తయారు చేయగా, నియోజకవర్గం లోని ఒక వర్గం తలారి ఆలోచన ను వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్య మంత్రి, పార్టీ అధిష్టానం జగన్ దగ్గర ఆరోపించి నట్లు ప్రచారం సాగింది. పార్టీ అధిష్టానం మాత్రం తలారి తీసుకున్న నిర్ణయాలకు, వివిధ పదవుల్లో కష్టపడ్డ వ్యక్తులకు అవకాశం కల్పించి ప్రతిపాదన పట్ల విశ్వాసం తో తలారి సిద్ధం చేసిన జాబితాలకు జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని వెల్లడైంది. ప్రస్తుతం విడుదలైన జాబితా తలారి ఆలోచనలతో సిద్ధమైన జాబితాయే అని తేలింది. ఈ మేరకు తాళ్లపూడి మండల నాయకునిగా కొలిశెట్టి నాగేశ్వరరావును, కొవ్వూరు టౌన్ నాయకునిగా చిట్టూరి అన్నవరం ను కొవ్వూరు మండలం కు వెంపాటి సురేష్ ను చాగల్లు మండలం కు మట్టా వెంకట్రావు ను నియమిస్తూ జాబితా ప్రకటితమైంది. అధికారం కోల్పోయిన సందర్భం లో పార్టీ ని ముందుకు నడిపించడం లో నియోజకవర్గ సమన్వయ కర్త కు సహకారం అందించాల్సిన సీనియర్లు ఆరోపణలు చేసే జాబితాలో ఉండటం బాధాకరమని నియోజక వర్గం లోని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యం లో నే నూతన నాయకగణం తలారి ని కలిసి ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదం లో వ్యక్తికి తీవ్ర గాయాలు




**పెనుమంట్ర, వజ్రభారతి, ఏప్రిల్ 26, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :**రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన వెలగల వారి పాలెంలో శనివారం రాత్రి జరిగింది. నిడదవోలు మండలం కాట కోటేశ్వరం గ్రామానికి చెందిన జుత్తిగ శ్రీరాములు తన కుమారునితో కలసి వీరవాసరం మండలం మడుగు పోలవరంలో తమ బంధువుల ఇంటికి మోటారు సైకిల్ పై వెళుచుండగా వెలగల వారి పాలెం గ్రామం దగ్గర లో మోటారు సైకిల్ అదుపు తప్పి రోడ్డు పై పడిపోవడం తో తలకు తీవ్రమైన గాయం అయింది . ఈ సందర్భంలో స్థానికులు వెంటనే స్పందించి పెనుమంట్ర 108 అత్యవసర వాహనానికి సమాచారం అందించగా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఈ. ఎం. టి. బాలకృష్ణ పైలెట్ మహేష్ సహకారం తో క్షతగాత్రునికి ప్రధమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కొరకు తణుకు ప్రవేట్ హాస్పిటల్ కి తరలించారు.



## పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భద్రతా చర్యల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా పోలీసు యంత్రాంగం

### అనుమానాస్పద వ్యక్తుల లేదా వస్తువులను గమనిస్తే తక్షణమే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి

భీమవరం, వజ్రభారతి, ఏప్రిల్ 26,పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :పహల్గామ్ వద్ద ఇటీవల జరిగిన ఉగ్రదాడిని దృష్ట్యా భద్రతా చర్యల నిమిత్తం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశానుసారం శనివారం మధ్యాహ్నం 4 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా .విధ్వంస నిరోధక తనిఖీలు:బాంబు గుర్తింపు బృందం మరియు డాగ్ స్క్వాడ్ సిబ్బంది నేతృత్వంలో జిల్లాలోని అన్ని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు రద్దీగా ఉండే బహిరంగ ప్రదేశాలలో విధ్వంసక వ్యతిరేక తనిఖీలు నిర్వహించడం జరిగింది.

**అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా**

జిల్లాలోని ప్రధాన పట్టణ కేంద్రాల్లో జన సంచారం ఎక్కువగా ఉండే మార్కెట్లు, షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు , ఇతర రద్దీ ప్రాంతాలలో అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడమే లక్ష్యంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది.

**లాడ్జ్ , హెూటల్ తనిఖీలు**

హెూటళ్లు , లాడ్జీలలో బస చేస్తున్నటువంటి వ్యక్తుల తనిఖీలు , వారి వివరాలు సేకరణ, ధ్రువపత్రాల పరిశీలన చేసి, లాడ్జ్ ,హెూటల్ నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించడం జరిగింది.

**వాహన తనిఖీలు**

జిల్లాలోని ప్రధాన కూడళ్లు, రహదారులు, అంతర్-జిల్లా సరిహద్దులు , జిల్లా ప్రవేశ , నిష్క్రమణ మార్గాల వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించి, అనుమానిత వాహనాలను స్వాధీన పరచుకోవడం జరిగింది. విస్తృత తనిఖీలకు జిల్లా ప్రజలు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనిస్తే తక్షణమే పోలీసు అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు.

## ప్రమాదకరం గా చిడిపి ఆర్ & బి రోడ్ బి ప్రమాద సూచిక ఏర్పాటు చేసిన గజ్జరం సర్పంచ్ గండి రాంబాబు



తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 26: చిడిపి గ్రామ శివార్లలో ఏటిగట్టు క్రింద ప్రధాన రహదారి క్రుంగిపోయి గట్టు కోసి వెయ్యడం తో పెద్ద గుంతలుగా ఏర్పడిన ప్రమాదకర పరిస్థితి నెలకొంది. అటు ఆర్ & బి రోడ్డు మార్గం గుండా వెళ్తున్న గజ్జరం గ్రామ సర్పంచ్ గండి రాంబాబు సామజిక స్పృహ తో స్పందించారు. అటుగా ప్రయాణించే వారికి ప్రమాదం పొంచి ఉందని గుర్తించేలా అక్కడ రెడ్ షర్టును తొడిగి ఒక కర్రను ఏర్పాటు చేసి ప్రమాద సంకేతాన్ని ఏర్పాటు చేసారు. ఆర్ & బి అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు కూడా చేపట్టక పోవడం తో ఆ రోడ్డు మార్గం గుండా ప్రయాణించే ప్రయాణికులు అనేకమంది తమ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణం చేయవలసి వస్తోంది. ఇది కాక ఈ రహదారి లో ఇసుక రవాణా చేసే వాహనాల నుండి జారీ పడిన ఇసుక మరింత ప్రమాద కరంగా మారింది. ఇకనైనా సంబంధిత అధికారులు సమస్యపై దృష్టి సారించి తక్షణమే తగిన చర్యలు చేపట్టి వాహన చోదకుల ప్రాణాలను పరి రక్షించాలని వేడుకుంటున్నారు.

# వావిలాలలో అక్రమ మట్టి దందా...

- పట్టించుకోని అధికారులు
- అక్రమ మట్టి రవాణాను అడ్డుకునేది ఎవరు
- అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోని వైనం
- ఎన్నో రోజులుగా కొనసాగుతున్న మట్టి దందా
- 189సర్వేనెంబర్ టీజీఐఐసీకి కేటాయించింది
- పట్టపగలు ట్రాక్టర్లతో... రాత్రి వేళల్లో టిప్పర్లతో
- ప్రభుత్వ స్థలంలో అర్థరాత్రి వేళలో అడ్డు అదుపు లేకుండా పోయింది



సంగారెడ్డి జిల్లా వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 26 పఠాన్ చెరువు తాలూకా రిపోర్టర్.గణేష్: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం వావిలాల గ్రామంలోని 189, ప్రభుత్వ భూములలో అక్రమంగా అర్ధరాత్రి వేళలో అక్రమార్కులు ఈ స్థలం నాదంటూ ప్రభుత్వ భూమిలో ఇష్టానుసారంగా కొన్ని వందల ట్రిప్పులు మట్టిని పరిశ్రమలకు బయటి వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. రాత్రి వేళలో టిప్పర్లతో, పట్టపగలు ట్రాక్టర్లతో వ్యాపారం కొనసాగిస్తున్నారు. పారిశ్రామిక వాడలు దగ్గర ఉండడంతో మట్టికి భారీగా డిమాండ్ పెరిగిపోయింది. రాత్రి వేళలో సాగుతున్న దందా కి కట్టడి పటిష్టమైన చర్యలు లేవు, అధికారుల ప్రజాప్రతినిధుల అన్నదండలతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు, ప్రభుత్వ స్థలాలను మావాంటూ, బెదిరింపులకు పాల్పడుతున్నారు, అక్రమార్కులు ఇక్కడే కాకుండా జిన్నారం మండలంలోని ప్రభుత్వ స్థలాలలో రాత్రి వేళల్లో ఇష్టానుసారంగా మట్టి దందా ఓ రోల్ మోడల్ గా మారిపోయింది. దీనికి అధికారుల సైతం చర్యలు చూపించకపోవడం గమనార్హం, రాళ్లకతో శివారులోని 286 సర్వే నెంబర్ గల అసైన్డ్ భూములో నుండి గత కొన్నేళ్లుగా సాగుతున్న ఎంతమంది అధికారులకు సమాచారం అందించిన తూతూమంత్రమైన చర్యలు చేపట్టారు. ఇప్పటికీ టీఎస్ఐసి పార్క్ లోకి కొన్ని వేల ట్రిప్పుల శివనగర్ చెరువులో నుంచి ప్రభుత్వ స్థలాలలో నుంచి జోరుగా కొనసాగుతుంది అయినప్పటికీ అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నారు. ఇకనైనా అధికారులు కఠిన చర్యలు తీసుకుని చొరవ చూపాలని స్థానికులు వాపోతున్నారు.

## గుబ్బాలమ్మ అమ్మవారికి వెండి కిరీటం, సుదర్శన చక్రం బహుకరణ

**కిర్లంపూడి, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) ఏప్రిల్, 26:-,** చిల్లంగి గ్రామ దేవత గుబ్బాలమ్మ వారికి 10 లక్షల రూపాయలు విలువచేసే వెండి కిరీటం మరియు సుదర్శన చక్రాన్ని గ్రామానికి చెందిన వ్యాపారవేత్త సంపర సుధాకర్ వినాయక వర్మ బుధవారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి వేద మంత్రోచ్ఛరణల మధ్య బహూకరించారు.మేళ తాళలతో,మంగళ వాయిద్యాలతో కిరీటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి అలంకరించారు. గ్రామంలోకి విచ్చేసిన సుధాకర్ దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాపార నిమిత్తం రాజమండ్రిలో ఉంటునాన్నని, గ్రామానికి వచ్చిన ప్రతిసారి అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుందని,అమ్మవారికి కిరీటం లేకపోవడం చూసి నేను వెండి కిరీటాన్ని ఇస్తానని గతంలో స్వర్గీయ కాళ్ల దొంగబాబుకు చెప్పానన్నారు. అందులో భాగంగానే అమ్మవారికి కిరీటాన్ని సుదర్శన చక్రాన్ని ఇవ్వడం జరిగిందని,అమ్మవారి కరుణా, కటాక్షాలు గ్రామస్తులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు.



ఆలయ పురోహితులు మాట్లాడుతూ అమ్మవారికి 10 లక్షల రూపాయలు విలువచేసే వెండి కిరీటం సుదర్శన చక్రం అందించిన సుధాకర్ వ్యాపారంలో దినదినాభివృద్ధి చెందుతూ,ఆయురారోగ్యాలు, సకల సంపదలతో ఉండాలని ఆశీర్వచనం అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుడాల రాంబాబు,సంగన వెంకటేశ్వరరావు, కాళ్ళ వెంకటేష్,యడ్ల మురళీకృష్ణ,ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## వారపు సంతలో వాహనాల తనిఖీలు




ముంచంగిపుట్టు, వజ్రభారతి, ఏప్రిల్ 26: అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు వారపు సంతలో శనివారం స్థానిక ఎస్సై జె,రామకృష్ణ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను చేపట్టారు.మారుమూల నుండి వచ్చే వాహనాల రికార్డులను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని లేనియెడల చలానాలు విధించి వాహనాలు సీజ్ చేస్తామని వాహనదారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారా పట్టుకుని ఉపాధి కూలీగా మారిన ఎస్ఐ రామకృష్ణ

**ముంచంగిపుట్టు, వజ్రభారతి, ఏప్రిల్ 26:** ఓ పోలీసు అధికారి(ఎస్సై) ఉపాధి హామీ కూలిగా మారారు. కూలీలతో కలిసి పని చేశారు.. అయితే.. ఉద్యోగం పోయి, కష్టాల్లో ఉండటంతో కూలీగా మారలేదు. ఉపాధి హామీ కూలీల స్థితిగతులను తెలుసుకొనేందుకు కూలీగా మారారు. రోజువారీ మార్నింగ్ వాక్ లో భాగంగా అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం సుజనకోట పంచాయతీ కొత్తసుజనకోటలో శనివారం ఉదయం అటుగా వాకింగ్ కు వెళ్లిన స్థానిక ఎస్ఐ జె.రామకృష్ణ ఉపాధి కూలీ పనులు చేస్తుండటాన్ని ఆయన గమనించారు. పని ప్రదేశంలో చేరుకుని ఉపాధి కూలీలతో సందడి చేశారు. పార, తట్టా పట్టుకొని గంటపాటు శ్రమించారు. ఉపాధి కూలీలతో కలిసి కాసేపు ముచ్చటించి, ఉపాధి హామీ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అయితే ఒక ఎస్ఐ స్థానంలో తమతో కలిసి పని చేయడం సంతోషంగా ఉందన్నారు కొత్తసుజనకోట గ్రామ ఉపాధి కూలీలు.




inted, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
ted at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU